VISALANDHRA Phone 6376

ఉదయం

Regd No. H. 803

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 353] విజయవాడ 18—3—1967 శనివారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	వీజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింపచేయును

దర్బార్ కాటుక

(జిరిష్టర్డ్)

తయారీదారులు: రాంబీర్ & కో., బొంబాయి - 4

దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

లోక్‌సభ స్పీకర్‌గా మాజీమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నిక

రహస్యబ్యాలెట్ పద్ధతిలో ఎన్నికజరగాలన్నప్రతిపక్షాలకోర్కెకు తాత్కాలిక స్పీకర్ నిరాకృతి

ప్రభుత్వ, ప్రతిపక్షసభ్యుల తీవ్ర వాదోపవాదాల మధ్య ఓటింగ్ నిర్వహణ

న్యూఢిల్లీ, మార్చి 17

నాలవ లోక్‌సభ స్పీకర్‌గా మాజీ మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఈరోజు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ సంజీవరెడ్డికి 278 ఓట్లు రాగా, ప్రతిపక్షాల తరపున పోటీ చేసిన శ్రీ తెన్నేటి విశ్వనాథానికి 207 ఓట్లు వచ్చాయి

ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షాలు తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించడం తోటే తాత్కాలిక స్పీకర్ మూజువాణి ఓటు తీసుకున్నారు

మూజువాణి ఓటుతో సంజీవరెడ్డి గెలుపొందినట్లు తాత్కాలిక స్పీకర్ ప్రకటించటంతోటే ప్రతిపక్ష సభ్యులు డివిజన్ కోరారు. అంతట ఓటింగ్ జరిగింది.

లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 282. అంటే శ్రీ సంజీవరెడ్డికి. రావలసిన ఓట్లకంటే 4 ఓటు తగ్గాయి

సభ్యుల ప్రమాణ స్వీకారం పూర్తైనవెంటనే పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డాక్టర్. రాం సుభాగ్‌సింగ్, స్పీకర్ పదవికి సంజీవరెడ్డి పేరును ప్రతిపాదించారు.

అడ్వకేట్ జనరల్ శ్రీ కె. సి. వంతోపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను బలపర్చారు

అంతకుముందు స్పీకర్ స్థానానికి సంజీవ రెడ్డి పేరును మంత్రిగావున్న శ్రీ రాంసుభాగ్ సింగ్ ప్రతిపాదించడం సబబా అని ఎస్.ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తాత్కాలిక స్పీకర్ శ్రీ సేట్ గోవిందదాస్ త్రోసిపేశారు.

వెంటనే శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, పి. రామమూర్తి, మధులిమాయే, ఎ. బి. వాజ్‌పాయ్, యస్ దండేకర్‌లు వేర్వేరు తీర్మానాలద్వారా శ్రీ విశ్వనాథం పేరును ప్రతిపాదించారు.

ఆ తీర్మానాలను మరికొందరు బలపర్చారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ పేరును స్పీకర్ స్థానానికి సూచించి తీర్మానాన్ని ఎవరూ ప్రతిపాదించలేదు. నిన్న ఖాడిల్కర్ పేరును ప్రతిపాదించిన శ్రీ బ్రహ్మప్రకాశ్ ఈరోజు సభలో లేరు. ఫలితంగా స్పీకర్ పదవికి మిగిలే పోటీలో శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ తెన్నేటి విశ్వనాథంగార్ల పేర్లు మాత్రం మిగిలాయి.

తీవ్ర వాగ్యుద్ధం

స్పీకర్ స్థానానికి అభ్యర్థుల పేర్లు ప్రతిపాదించిన తర్వాత, ప్రతిపాదించక ముందు కూడా లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్షసభ్యులకు మధ్య తీవ్రవాగ్వాదాలు జరిగాయి సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.

స్పీకర్ ఎన్నిక రహస్యబ్యాలెట్ పద్ధతి ద్వారా జరగాలని ప్రతిపక్షాలు గట్టిగా వాదించాయి.

స్పీకర్ పదవికి అభ్యర్థి పేరును మంత్రి ప్రతిపాదించటం అభ్యంతరికరమని, సంజీవ రెడ్డి పేరును పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రతిపాదించగానే శ్రీ మధు దండవతే విమర్శించారు.

స్పీకర్ పదవికి ఒక వ్యక్తి పేరును మంత్రి ప్రతిపాదించారంటే దాని అర్థం ఆ వ్యక్తి మంత్రికి 'అప్తుడనే అర్థం' అని పేర్కొంటున్న పార్లమెంటరీ సంప్రదాయాలను శ్రీ మధులిమాయే స్పీకర్ దృష్టికి తెచ్చారు.

అధికారపార్టీలో సత్సంప్రదాయాలను నెలకొల్పాలని మధులిమాయే అటుండగా "నీవు యిప్పుడు ఉపన్యాసం చెప్పనక్కర్లేదు. అనలు సంగతేమిటో చెప్పు" అని కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు.

దానితో ఉద్రేకం పొందిన లిమాయె యిలా అన్నారు.

"నే చెప్పేది ఎలా వినాలో మీరు నేర్చుకోండి. మీకు బలంవున్న రోజులు కావివి. అలా గతించినవి. జూ వస్తు జాతి యిప్పుడు మా వెనుకవుంది."

పి. యస్. పి. గ్రూపు నాయకుడు శ్రీ యస్. యమ్. త్రిపాఠి మాట్లాడుతూ ప్రస్తుత ఎదిస్థితుల దృష్ట్యా, పాత సంప్రదాయాన్ని పాటించాలని కోరారు

ఒక పార్టీ వ్యక్తిని స్పీకర్ పదవికి పోటీ పెట్టి, బహిరంగంగా ఓటింగ్ జరపటం అంటే, అర్థం ఏమిటని? ప్రశ్నించారు. నూతన సంప్రదాయం నెలకొల్పబడుతున్నదని ప్రచారం లేదని చెప్పారు.

ప్రతిపక్షాలు చేసిన అన్ని విజ్ఞప్తులనూ ఇలా తోసివేయటం సంచిదికాదని పార్టీల గ్రూపు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ పేర్కొన్నారు. మధులిమాయే విజ్ఞప్తిని కాంగ్రెస్ ఆలోచించాలని కోరారు.

సిండికేటుకు పునరావాసం

మధులిమాయే తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై తాత్కాలిక స్పీకర్ శ్రీ గోవిందదాస్ రూలింగ్ యిస్తూ మంత్రి కూడా పార్లమెంటు సభ్యుడే గనుక స్పీకర్ పదవికి ఆయన పేరును ప్రతిపాదించ వచ్చునని అన్నారు.

ఈ దశలో శ్రీ యస్ యమ్. జెడ్ లేచి "వాళ్ళు సిండికేటుకు పునరావాసం కల్పిస్తున్నట్లున్నదని" వ్యాఖ్యానించారు.

స్పీకర్ పదవికి అభ్యర్థుల పేర్లు ప్రకటించిన వెంటనే శ్రీ మధులిమాయే లేచి ఎన్నిక రహస్యబ్యాలెట్ పద్ధతిలో జరపాలని కోరారు. అందుకు అవసరమయితే సభా నిబంధనలలోని 4. 7 నెక్షన్లను రద్దు చేయాలని కోరారు.

అభ్యర్థులెవరని కాంగ్రెస్ సభ్యులు కేకలు వేస్తుండగా వివిధ ప్రతిపక్ష గ్రూపునాయకులు ఒకోక్షణి లేచి మధులిమాయే దీనాంశమును బలపర్చారు.

శ్రీ మధులిమాయే తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తాత్కాలిక స్పీకర్ శ్రీ సేట్ గోవిందదాస్ త్రోసిపేశారు.

వెంటనే శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, పి. రామమూర్తి, మధులిమాయే, ఎ. బి. వాజ్‌పాయ్, యస్ దండేకర్‌లు వేర్వేరు తీర్మానాలద్వారా శ్రీ విశ్వనాథం పేరును ప్రతిపాదించారు.

ఆ తీర్మానాలను మరికొందరు బలపర్చారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ పేరును స్పీకర్ స్థానానికి సూచించి తీర్మానాన్ని ఎవరూ ప్రతిపాదించలేదు. నిన్న ఖాడిల్కర్ పేరును ప్రతిపాదించిన శ్రీ బ్రహ్మప్రకాశ్ ఈరోజు సభలో లేరు ఫలితంగా స్పీకర్ పదవికి మిగిలే పోటీలో శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ తెన్నేటి విశ్వనాథంగార్ల పేర్లు మాత్రం మిగిలాయి.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఈరోజు సభలో లేరు. ఆయన ఆదేశాలమేరకు కాంగ్రెస్ సభ్యులు తమ అభ్యర్థి పేరును ప్రతిపాదించ వద్దని కోరారు.

కాంగ్రెస్‌లో చీలికలు

స్పీకర్ ఎన్నికకు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థులపేర్లు చూస్తే ఎవరు స్పీకరుగా వుండాలనే విషయంలో కాంగ్రెస్‌లోనే విభేదాలున్నట్లు స్పష్టమవుతున్నదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

ఖాదిల్కర్ పేరును ఎవ్వరూ ప్రతిపాదించలేదుగదా? అని తాత్కాలిక స్పీకర్ అన్నప్పుడు, "నేడు కార్యక్రమం నేత్రాల్లో కాంగ్రెస్ తరపున యిదేదో పేర్లు పిలుచుకోవా?" అని వాజ్‌పాయ్ కోసంగా అన్నారు.

సంజీవరెడ్డి ఎన్నికయినట్లు ప్రకటించటం తోటే, సభ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి, స్వతంత్ర గ్రూపునాయకులు శ్రీ ఎం. ఆర్. మసానీలు, ఆయనను హర్షధ్వానాల మధ్య అధ్యక్ష స్థానంవద్దకు నడిపించుకు వెళ్ళారు.

ఇందిరాగాంధి అభినందన

సంజీవరెడ్డి అధ్యక్ష స్థానాన్ని స్వీకరించటంతోనే, నూతన స్పీకర్‌ను అభినందిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడారు.

సభా గౌరవాన్ని, మర్యాదను కాపాడటంలో, సభను కంట్రోలు చేయటంలో, నూతన స్పీకర్ దృఢంగా వుండగలరనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

స్పీకర్ ఏ పార్టీకి చెందరనీ, మొత్తం సభ ప్రతినిధి ఆయన అని ప్రధాని అన్నారు.

నిష్పక్షపాతంగా నూతన స్పీకరు వ్యవహరిస్తుందనే ఆశాభావాన్ని ప్రధాని వ్యక్త పరిచారు.

ఇంతకు ముందున్న స్పీకర్లు అధ్యక్ష స్థానానికి, తెచ్చిన ప్రతిష్ఠను నూతన స్పీకర్ మరింత యినుమడింప చేయాలని అన్నారు.

కాంగ్రెసుకు సంజీవరెడ్డి రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 17

లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు

పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ, శ్రీ సంజీవరెడ్డి సభలో ప్రకటన చేయగానే, వివిధ రాజకీయపార్టీల సభ్యులు హర్షధ్వానాలు చేశారు

ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకరుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

లక్నో, మార్చి 17

ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకరుగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బనారసీదాస్ అగర్వాల్ నేడు ఎన్నికయ్యారు. ప్రతిపక్ష ఐక్య సంఘటన అభ్యర్థి శ్రీ గంగారామ్ తల్వార్ 33 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అగర్వాల్‌కు 236 ఓట్లురాగా, ప్రతిపక్ష ఐక్యసంఘటన అభ్యర్థికి 199 ఓట్లు వచ్చాయి. మొత్తం 417 వోట్లు పోలయినాయి. మూడు ఓట్లు చెల్లలేదని ప్రకటించారు.

రాష్ట్రశాసనసభ కమ్యూనిస్టుపక్ష నాయకునిగా శ్రీ స్వర్ణవేమయ్య

హైదరాబాద్, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమ్యూనిస్టు సభ్యులు నేడిక్కడ సమావేశమై శ్రీ స్వర్ణవేమయ్యను తమ నాయకునిగా ఎన్నుకున్నారు

శ్రీ కోడుగంటి గోవిందరావు కమ్యూనిస్టు పక్షానికి ఉపనాయకునిగానూ, శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు కార్యదర్శిగానూ, విప్‌గానూ పనిచేస్తారు

అశోక్ మెహతా పై అమెరికా ఆశలు

కొత్తగా పెట్రోలియం, రసాయనాల శాఖ కూడా ఆయనకే లభ్యమైనందుకు సంతసం

న్యూఢిల్లీ, మార్చి 17,

కేంద్ర మంత్రివర్గంలో ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతాకు, ఆర్థికం, పెట్రోలియం, రసాయనాల శాఖల బాధ్యత అప్పగించడంతో అమెరికా హర్షం ప్రకటిస్తున్నది. అయితే ఆహార మంత్రిగా శ్రీ జగజీవన్‌రామ్‌ను నియమించడంతో అమెరికా ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా వుంది.

ఉపప్రధాని, ఆర్థికమంత్రి అయిన శ్రీ మొరార్జీ దేశాయ్ తాను మితవాద పక్షంలోనే వుండాలని సూచించినా అమెరికా వర్గాలు మాత్రం ఆయన్ను "గట్టి జాతీయవాది"గా మాత్రం భావిస్తున్నారే గాని "ప్రకా నాయకుడుగా మాత్రం" గుర్తించడం లేదు.

దేశాన్ని స్వావలంబనంగా తయారు చేయడానికి చేసే ప్రయత్నాలను ద్విగుణీకృతం చేయడానికంటూ, ఆహార రాబడులు, కుటుంబ నియంత్రణ శాఖలను కలిపి వేయడాన్ని అమెరికా వారు అభినందించినప్పటికీ, కుటుంబ నియంత్రణ బాధ్యతగల శాఖ హర్షం ప్రకటిస్తున్నారు. శ్రీ చంద్రశేఖర్ కుటుంబ నియంత్రణ రంగంలో, ప్రజీకరుగానాట్టి జరా విరోధానికి ఆయన అనేక కొత్తవర్గాలు ప్రవేశపెట్టగలరనీ భావిస్తున్నారు.

కొత్త ఆహారమంత్రిని గురించి యిప్పుడు చెప్పడం అయిష్టంగా వుందని యీ వర్గాలవారు భావిస్తున్నారు. అయితే మాజీ ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యానికి ఉద్వాసన యివ్వడం పట్ల యీ వర్గాలు విచారాన్ని ప్రకటిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలలో ఆయన ప్రజాదరణ చూసి గొప్పవాడని గూడా తెలుపుతున్నాయి

ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణల్లో కొత్త ఆహారమంత్రికి, దాదాపు అనుభవం వుండదు. ఆయన గట్టి అమెరికా వ్యతిరేకి గానే. వారు భావిస్తున్నారు.

వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్ దేశ వాణిజ్య విధానంలో వాస్తవికతను ప్రవేశపెట్టగలరని యీవర్గాలు ఆశిస్తున్నాయి.

శ్రీ చాగ్లా తిరిగి విదేశాంగ వ్యవహారాల మంత్రిగా నియమింపబడడంతో, గత 18 మాసాలుగా భారత ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన విదేశాంగ విధానంలో గుణనీయమైన మార్పు ఉండకపోవచ్చునని వీరు భావిస్తున్నారు.

విజయవాడలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభ-

18—3—1967

శనివారం సాయంత్రం

గం 6-30లకు, గాంధీనగరం

న్యూ ఇండియా సెంటరులో

అధ్యక్షులు:

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు,

ఉపన్యాసకులు:

శ్రీ చంద్ర రాజేశ్వరరావు,

(భారత కమ్యూనిస్టుపార్టీ - ప్రధాన కార్యదర్శి)

శ్రీ దాసరి నాగభూషణరావు

(కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి. కార్యదర్శి)

మద్రాసు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల వేతనాలలో కోత

మద్రాసు, మార్చి 17

మద్రాసురాష్ట్ర శాసనసభకు ఎన్నికైన స్పీకర్, డిప్యూటీ స్పీకర్ యిద్దరూ మంత్రులంటేనే వేతనాలనుతగ్గించుకుంటారు.

నెలకు వేయి రూపాయలకు మాటుగా రు 550 లను మాత్రమే తీసుకుంటానని స్పీకర్ శ్రీ ఎస్. వి. ఆదికేశవన్ ప్రకటించారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ పుల్వార్‌గోవిందన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నెలకు 500 లకు జీతానికి బదులుగా 350 రూపాయలు మాత్రమే తీసుకుంటానని ప్రకటించారు.

మైసూరు శాసనసభలోని 18 ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసనసభ్యులు ఇండిపెండెంట్లతోసహా 90 మంది ఐక్యసంఘటనగా ఏర్పడడానికి నిర్ణయించుకున్నారు.

హైదరాబాద్, మార్చి 16

ఆంధ్ర మంత్రి పదవిని వదలి, తాను కేంద్రమంత్రి పదవికి వెళ్ళడం పుట్టింటిని వదలి అత్తవారింటికి కొత్తకోడలు వెళ్ళినట్టు వుందని కేంద్ర ఉక్కుశాఖామంత్రి డాక్టరు చెన్నారెడ్డి నేడిక్కడ వ్యాఖ్యానించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తొలి సమావేశం నేడే

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మార్చి 17

కొత్తగా ఎన్నికైన రాష్ట్ర శాసన సభ తొలి సమావేశము రేపు ఉదయం ప్రారంభం కానున్నది. రేపు అంతా నూతన శాసన సభ్యుల ప్రమాణ స్వీకరణ జరుగుతుంది. 20 వ తేదీ వుదయం స్పీకరు డిప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక జరుగుతుంది. సాయంత్రం 4 గంటలకు ఉభయ సభల సంయుక్త సమావేశములో గవర్నర్ ప్రసంగిస్తారు.

ప్రమాణ స్వీకారాలు స్పీకరు, డిప్యూటీ స్పీకరుల ఎన్నికలు, నిర్వహించడానికి గాను గవర్నర్ ఇదివరకే సీనియర్ శాసనసభ్యులైన శ్రీ ఆరిగే రామస్వామిని తాత్కాలిక సభాపతిగా నియమించారు.

రేపు ప్రారంభం కానున్న నాల్గవ శాసన సభలో, ఇదివరకటి శాసనసభలో సభ్యులుగా వుండి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్న అధికార, ప్రతిపక్ష సభ్యులలో పెక్కుమంది వుందరు.

ప్రతిపక్షంలోని ముఖ్యులలో శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తెన్నేటివిశ్వనాథం, వేమూలపల్లి శ్రీకృష్ణ, రాజగోపాల్ నాయుడు, టి. కె. ఆర్. శర్మ, నల్లపనేని ప్రసాదరావు వంకా సత్యనారాయణ, వెల్లంకి విశ్వేశ్వరరావు, మార్క్సిస్టు పార్టీకి చెందిన కె. యల్ నరసింహం. గుంటూరు శాసనయ్యగార్లు ఈ సభలో వుందరు.

1946 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రశాసన సభకు ఎన్నికైన నాటి నుండి మొన్నటి వరకు అవిచ్ఛిన్నంగా శాసన సభ్యులుగా వ్యవహరించిన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గణుతికెక్కిన సీనియర్ పార్లమెంటేరియన్లలో ఒకరు. ఆంధ్ర రాష్ట్ర ప్రధాన సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకొని వాటిని శాసనసభ వేదికద్వారా ప్రభుత్వ దృష్టికితెస్తూ వాటి పరిష్కారము నకై అవిరళకృషి చేసినవారు. రాష్ట్ర పారిశ్రామికీకరణ వారి అత్యంత అభిమాన విషయము. ఆంధ్రదేశపు పారిశ్రామిక అభివృద్ధి మందగతిన సాగకుండుట ఎంతో ఆవేదన వ్యక్తంచేస్తూ కేంద్రప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర పారిశ్రామికీకరణవిషయంలో అనుసరిస్తున్న తటస్థవైఖరి పట్ల పెరుగుతున్న ప్రజాందోళనను ప్రతిబింబిస్తూ. అంతేకాక వివరాలతో ఆయాతమస్యల సమాధానాన్ని పురస్కరించుకుని ప్రతిపక్ష నాయకునిగా ఆయనచేసే ప్రధానోపన్యాసము ముగిసేకాకు.

పిఠాపురం రైతు, అనర్గళ భాషా పుష్కలుడు, కవిత్వధురీణుడుగల తన ప్రసంగాలతో సభను ఆకర్షించుచుండిన ప్రతిపక్ష నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ మొన్నటి ఎన్నికల్లో సంగరగిరి నియోజకవర్గములో ఓడిపోయారు.

మూడుసంవత్సరాలకాలం సాధారణ బడ్జెట్‌పై ప్రతిపక్షం తరపున తన్నును ముగిస్తూ చేసిన ఉద్వేగ భరిత ప్రసంగము సభ్యులో వెన్నుపోటు మూలంగా వమిపోయిన దుర్భగము సభలో ఆయన లేని సన్నివేశాల్లో గుప్తుకు వచ్చింది.

ఏదేమైనప్పటికీ, పిఠాపురం భాగ ప్రకటన, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారు వారు ప్రస్తుతం సభలో లేకపోయినా తన్నుని సరిగా వుండే లక్షణాలు శ్రీ ప్రసాదరావు, తమపక్ష ఎన్నికలలో పోటీ చేయలేదు.

ప్రజా పార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం లోకసభ సభ్యులుగా వుండటానికి నిర్ణయించుకున్నందున, ఎడిటర్ చెందిన రాజకీయపోస్టు. ప్రజాసమితైన పార్లమెంటేరియన్‌ను ఆంధ్ర శాసనసభ నష్టపోయింది. ఎప్పుడూ శాసనసభ లైబ్రరీలో పుస్తకాలు, పత్రాలు తిరుగవేస్తూ నిష్పాక్షపాతంగా వర్తించుకు వస్తే చేసినట్టుండే కృషిలో వర్తించుకు వస్తే చేసినట్టుండే స్వతంత్ర పార్టీ ఉపనాయకులు శ్రీ రాజగోపాల్ నాయుడు. ఏకైక కోశవలిస్టు సభ్యులు శ్రీ టి. కె. ఆర్. శర్మ. కమ్యూనిస్టు సభ్యులలో శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు గారలు కూడా ఈసారి ఈ సభలో వుందరు. శ్రీ నాయుడు ఈసారి పోటీచేయలేదు. శ్రీ శర్మ, విశ్వేశ్వరరావుగారలు ఓడిపోయారు.

ప్రశ్నోత్తరాల సందర్భములో మంత్రులు ఉహించని అనుబంధ ప్రశ్నలు అడిగించి నిక్కచ్చులు కల్గించే కమ్యూనిస్టుసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, అతితీవ్ర సమస్యను గంభీరముగా తప్పిస్తున్న సమయంలో కూడా దమదక్కారములతో, రన్నింగ్ కామెంటరీ సాగించే శ్రీ సర్వేశ్వరరావు కూడా ఈ దఫా వెగ్గలేకుండా.

గతములో సభ్యులుగా వుండి తిరిగి ఎన్నికైన ప్రతిపక్ష సముఖులో కమ్యూనిస్టు వారికి చెందిన శ్రీయుతులు స్వర్ణవేమయ్య, గోవిందరావులున్నారు.

మార్క్సిస్టుపార్టీకి చెందిన శ్రీ తరిమెల నాగిరెడ్డి, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారున్నారు.

ప్రభుత్వ విధానాలను సమర్థవంతముగా వ్యక్తీకరిస్తూ, ప్రతిపక్ష సభ్యుల వాదనలకు సమాధానమిచ్చే వక్తలుగా గుర్తింపబడిన ప్రముఖ కాంగ్రెస్ సభ్యులు శ్రీ భక్తవత్సలం, శ్రీ జి. వి. కొండయ్య, శ్రీ లక్ష్మణదాస్‌గార్లు ఈ దఫా ఓడిపోయారు.

ఇటు కాంగ్రెస్‌లోనూ, అటు ప్రతిపక్షంలోనూ పాతవారు కొద్ది మందేవున్నందున, కొత్తవారు కూడా అనుభవం పుణికిపోని రాణించగలరని భావించబడుతున్నది.

ఎదిమందివున్న కమ్యూనిస్టు పక్షంలో నల్గురు న్యాయశాస్త్ర పట్టభద్రులున్నారు. వారు శ్రీయుతులు సి. హెచ్. రాజేశ్వరరావు, పూలనుబ్బయ్య, తీగల, సత్యనారాయణ, జి. కేశయ్య. ఇందులో సి. హెచ్. రాజేశ్వరరావు 1952 నుండి 1962 వరకు శాసన సభ్యులుగావున్నారు.

ఈ దఫా సభలో సహశాసనసభ్యులలో రిపబ్లికన్ పార్టీకి చెందిన శ్రీమతి కె. తారకమ్మ మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌కు చెందినవారే.

గత సభలో కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులుగా వున్న శ్రీయుతులు ఆనుపు కనులా చేవి, ఆనందాచేనిగార్లు ఈ దఫా పోటీ చేయలేదు.

మొట్టమొదటిసారి శాసనసభకు ప్రాతినిధ్యము పొందిన పార్టీలు జనసంఘ్, రిపబ్లిక్ పార్టీలు.

ఈ సమావేశములో గవర్నర్ ప్రసంగముపై చర్చ, ఆమోదం, వెంకటకు సంబంధించిన బిల్లులు మినహా కార్యక్రమమేమీ వుండకపోవచ్చునని భావిస్తున్నారు. ఈ సమావేశము ఏప్రిల్ 20వ తేదీవరకు పొడుగు చేయబడినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశములో భారతదేశ రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి.

హరియానాలో స్పీకర్‌గా అధికార కాంగ్రెసు అభ్యర్థి ఓటమి: ముఖ్యమంత్రి పదవికి శ్రీ భగవత్ దయాళ్ శర్మ రాజీనామాచేయాలని డిమాండ్

చండీఘర్, మార్చి 17

తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు ప్రతిపాదించిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామ వీరేంద్రసింగ్, అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదయాకిషన్‌ను ఓడించి హరియానా శాసనసభా స్పీకర్‌గా నేడు ఎన్నికయ్యారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ మన్‌పూర్ సింగ్ డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీ స్పీకర్‌పదవికి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిని పోటీ పెట్టలేదు.

డిప్యూటీ స్పీకర్‌పదవికి శ్రీ మన్‌పూర్ సింగ్ పేరును జనసంఘపక్ష నాయకులు శ్రీ సంగల్‌సేన్ ప్రతిపాదించగా ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ లక్ష్మణసింగ్ బలపరిచారు.

స్పీకర్ పదవికి ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ లక్ష్మణసింగ్ పేరును ప్రతిపక్షాల సభ్యులొకరు మొదట్లో ప్రతిపాదించి నప్పటికీ ఆ తర్వాత ఆయన తన ప్రతిపాదనను ఉపసంహరించు కున్నారు.

అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దయాకిషన్ పేరును ముఖ్యమంత్రి భగవత్ దయాళ్ శర్మ ప్రతిపాదించారు.

స్పీకర్ ఎన్నిక అనంతరం ముఖ్యమంత్రి శ్రీ శర్మ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తన తీర్మానం 37-40 ఓట్ల తేడాతో ఓడిపోయిందని చెప్పారు. తన అభ్యర్థి ఓటమికి 12 మంది కాంగ్రెస్ సభ్యులు కారణమని చెప్పారు.

అధికార కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారకులైన కాంగ్రెస్ సభ్యుల 12 మంది పేర్లను శ్రీ శర్మ పేర్కొన్నారు.

స్పీకర్ ఎన్నిక అనంతరం తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు, ప్రతిపక్ష సభ్యులు అందరూ శ్రీ శర్మను ముఖ్యమంత్రి పదవికి రాజీనామాఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు.

పదముగ్గురు తిరుగుబాటు కాంగ్రెస్ శాసన సభ్యులు, ముఖ్యమంత్రి శ్రీ శర్మను వెంటనే రాజీనామా ఇవ్వండవలసిందిగా, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌కు టెలిగ్రాము ఇచ్చినట్లు తెలుస్తున్నది.

మరో ఉపఎన్నికలో సిరిమావో పార్టికి ఘన విజయం

కొలంబో, మార్చి 17

సింహళ ప్రతినిధుల సభకు నిన్న జరిగిన మరొక ఉపఎన్నికలో శ్రీమతి సిరిమావో పార్టీ విజయం సాధించడంతో, సింహళంలో రాజకీయ వాతావరణం ప్రభుత్వానికి వ్యతిరేకంగావుందని మరోసారి రుజువయ్యింది.

దీనితో 1965 మార్చిలో ఎన్నికల తర్వాత ఏర్పడ్డస్థానాలకు ఉపఎన్నికలు జరగ్గా సిరిమావో పక్షమయిన శ్రీ లంకాప్రీడంపార్టీ 6 స్థానాలు అధికమయినాయి.

1965 ఎన్నికల్లో అధికారపార్టీగెల్చుకున్న ఒక సీటు తప్ప అదు సీట్లలోనూ, 7 వ స్థానంలో ఇండిపెండెంట్ గెల్చి ప్రభుత్వ పక్షంలో చేరారు.

నిన్న జరిగిన చివర్నుంచర నియోజకవర్గ ఉపఎన్నిక అత్యంత ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పరస్పర ఘర్షణలు జరిగినట్లు వార్త అందాయి

గుప్తు తెలియని వ్యక్తులు ఒకచోట ఒక కోటను తగులబెట్టారు.

యునైటెడ్ నేషనల్‌పార్టీ అభ్యర్థి, అంక ప్రియపార్టీ అభ్యర్థి చేతిలో 2433 వోట్ల తేడాతో పరాజయం పొందారు.

రాజస్థాన్‌లో, ఏడు శాసనసభ్యుల రాష్ట్ర గవర్నర్ సంపూర్ణానంద్ దిద్దిబొమ్మను తగులబెట్టారు.

పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షునిగా శ్రీ కె. హనుమంతయ్య

న్యూఢిల్లీ, మార్చి 17

పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షుడి పదవికి ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ రాజీనామా చేశారు.

ఇప్పటివరకు, ఆ కమిషన్‌లో సభ్యునిగా ఉన్న శ్రీ కె. హనుమంతయ్య, అధ్యక్షునిగా నియమింపబడ్డారు.

కాశ్మీర్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

జమ్మూ, మార్చి 17

శ్రీ జి. ఎం. సాదిక్ ముఖ్యమంత్రిగా కాశ్మీర్ నూతన మంత్రివర్గం నేటి ఉదయం పదకొండు గంటలకు ప్రమాణ స్వీకారం చేసింది.

నూతన మంత్రివర్గంలో 14 మంది మంత్ర

విశాలాంధ్ర

ఐక్యతకు పిలుపు: విచ్ఛిన్నతకు కవ్వింపు

"కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీలు రెండూ సహజీవనంచేస్తూ సహకరించుకోవాలి, ఒకరి సాయం లేకుండా మరొకరు గెలవలేరు కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలు కలిసి పనిచేయనిదే, ప్రజాతంత్ర ఉద్యమం ముందుకుపోదు."

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ఎన్నికల అనంతరం చేసిన సమీక్షలో పై విధంగా ఉంది.

ఇందుకు విరుద్ధంగా మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ ఎన్నికల సమీక్షలోని ముఖ్య గుణపాఠం చూడండి:

"కమ్యూనిస్టు ఉద్యమ విలువలకు ద్రోహం చేస్తూన్న రివిజనిస్టు విధానాలను కడిగి ఎండవేస్తూ ... ఉండాల్సిన అవసరాన్ని ఈ ఎన్నికలు నొక్కి చెబుతున్నాయి"

ఒక ఎన్నికల సమీక్ష ఐక్యకార్యాచరణకు పిలుపు. మరొక ఎన్నికల సమీక్ష అనైక్యత, విచ్ఛిన్నతల కొనసాగింపుకు కవ్వింపు

ఎన్నికలకు పూర్వం ఏ అంచనాతో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో ప్రవేశించిందో, మార్క్సిస్టు పార్టీ అంచనా లేవో, ఇదే సంచికలో వేరే ఇస్తున్నాము

మౌలికమైన, విప్లవాత్మకమైన మార్పులకు, కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాతంత్ర ప్రభుత్వాల స్థాపనకు పరిస్థితులు పరిపక్వంగా ఉన్నాయనేది కమ్యూనిస్టుపార్టీ అంచనా కాంగ్రెస్ గుత్తాధికారాన్ని తగ్గించాలనీ, అందునా తమ పార్టీ బలాన్ని వీలైనంతగా పెంచుకోవాలనేది మాత్రమే మార్క్సిస్టుపార్టీ లక్ష్యం

ఎన్నికల ఫలితాలు మార్క్సిస్టు నాయకత్వం అంచనాలను తల్లక్రిందులు చేశాయి కమ్యూనిస్టు పార్టీ అంచనాలు సరైనవని నిరూపించాయి

ఐనా మార్క్సిస్టు నాయకులు ఈ ఎన్నికలద్వారా తమ ఎన్నికల ఎత్తుగడలు సరైనవని ఆత్మసమర్థన చేసుకుంటున్నారు

దేశంమొత్తంమీద, ప్రత్యేకించి ఆంధ్ర, బెంగాల్‌లలో తమ పార్టీదే పైచేయిఅని, కమ్యూనిస్టు పార్టీకి స్థానం లేదని నిరూపించటం తమ లక్ష్యంగా మార్క్సిస్టు నాయకత్వం చేపట్టింది "కమ్యూనిస్టు పార్టీ తన మరణశాసనాన్ని రచించుకుంటున్నది" అని మార్క్సిస్టు నాయకులు బసవపున్నయ్య చేసిన ప్రసంగాన్ని ప్రజలింకా మరచిపోలేదు

మార్క్సిస్టునాయకుల ఈ ఎత్తుగడలు కూడా ధ్వంసమైనాయి. దేశంమొత్తంమీదకమ్యూనిస్టుపార్టీ తనస్థానాన్ని కాపాడుకోవటమేగాక కొత్త రాష్ట్రాలకు విస్తరించింది ఆంధ్రలో కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలకు దాదాపు సమాన బలం ఉన్నదని నిరూపితమైంది పశ్చిమ బెంగాల్‌లోమార్క్సిస్టునాయకత్వం అంచనాలన్నీ తల్లక్రిందులైనాయి.

ఓట్లు, సీట్లు, మొదలైన లెక్కల జోలికి వెళ్ళకుండానే, ప్రతిఒక్కరికీ బోధపడే అంశాలివి.

గతాన్ని గురించిన సరైన గుణపాఠాలు గ్రహిస్తేనే, భవిష్యత్తుకు తగిన కర్తవ్యాలను చేపట్టటం సాధ్యం.

మార్క్సిస్టు నాయకత్వం పై రెండు విషయాలలోనూ విఫలమౌతున్నది

కమ్యూనిస్టుపార్టీతో కలసి పని చేయటం ప్రారంభిస్తే, తమ రాజకీయ దివాళా కోరుతనం ఎక్కడ బైటపడుతుందోఅనేభయంమొదట తమ బలాన్ని పెంచుకోవాలనీ, తరువాత కమ్యూనిస్టుపార్టీ దొరనుండి మార్క్సిస్టు నాయకత్వాన్ని పట్టి పీడిస్తున్న జాడ్యం కమ్యూనిస్టుపార్టీపైన, ఆ పార్టీనాయకత్వంపైన గుడ్డి విద్వేషాన్ని తమ అనుచరవర్గంలో రెచ్చగొట్టితేతప్ప తమ పార్టీ అస్తిత్వం కాపాడుకోలేమనేది వారి భయం

ఇదే భయం ఆ నాయకత్వాన్ని నేటికీ వెన్నాడుతున్నది

మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ బసవపున్నయ్య ఇటీవల జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పిన ఈ మాటలు చూడండి:

"ప్రజలకోర్కెలకై సాగేపోరాటాలలో రెండు పార్టీలుగా కలిసి పని చేయటానికి ఎలాంటి అభ్యంతరంలేదు...ఇలాంటి ఐక్యకార్యాచరణకు మేము ప్రతిబంధకంగా నిలచిన ఘటన అంటూ ఇప్పటి వరకూ లేదు"

గత చరిత్రలోకి వెళ్ళి ఐక్య కార్యాచరణకు మార్క్సిస్టు పార్టీ పెట్టిన అడ్డంకు లన్నిటినీ ప్రస్తావించ నక్కరలేదు కాని, బసవపున్నయ్య తప్పనిసరై, విధిలేక పై మాటలు అంటున్నాడని గ్రహించడం కష్టం కాదు

"కలిసి కృషిచేయడానికి అభ్యంతరం లేదు" అనే మాటలో బెరుకు, తిరిగి అడ్డంకులు కల్పించాలనే పన్నుగడ వ్యక్తం కాగా, 'కలసి పనిచేద్దాం రండి' అని ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యదర్శి వర్గం ఇచ్చిన పిలుపులో చొరవ, ముందుచూపు వ్యక్తమౌతున్న వాస్తవం ప్రతిఒక్కరూ గమనించి తీరుతారు.

చీలికను సమర్థిస్తూ శ్రీ బసవపున్నయ్యఆదే గోష్ఠిలో"చీలినందు వలననే ఆ మేరకైనా ఖచ్చితమైన కాంగ్రెస్ వ్యతిరేక విధానాన్ని అవలంబించగలిగాము" అని అన్నాడు

తామే చీలికను సృష్టించామని పైమాటల ద్వారా శ్రీ బసవపున్నయ్య పరోక్షంగా అంగీకరిస్తున్నాడు

కాగాఆపార్టీ ఎన్నికలప్రణాళిక చూసినా, ఎన్నికలలో వారి ఎత్తుగడలను చూసినా ఖచ్చితమైన కాంగ్రెస్ వ్యతిరేకతకాక, కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాపెల్లుబాటు తక్కువ అంచనావేయటమే వారి ప్రత్యేకతఅని, చీలికకు ఇదికాక, ఇంకేవో కారణాలున్నాయని విదితం.

ఇక భవిష్యత్తు చూద్దాం.

"వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యకార్యాచరణలో ఒక నూతన శకం ఏర్పడ్డది. ఈ సవాలును వామపక్షశక్తులు జయప్రదంగా ఎదుర్కోవాలి" అనే శంఖారావం కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నుండి వెలువడ్డది.

తమ అంచనాలు ఎన్నికలలో తప్పిపోయాయనే దుగ్ధ "భవిష్యత్తును గురించి ఇప్పుడే మి చెప్పగలం" అనే సంశయ, సందేహాలు మార్క్సిస్టు పార్టీ నాయకుల మాటలలో స్పష్టంగా వ్యక్తమౌతున్నవి.

ఎన్నికలకు పూర్వం, ఎన్నికల తర్వాత కమ్యూనిస్టుపార్టీ బొరవలతో, ముందుచూపులతో, ఆత్మవిశ్వాసంతో, వామపక్షాల ఐక్యతకు కృషి చేస్తున్నది కాంగ్రెసుకు వ్యతిరేకంగా వామపక్షప్రజాతంత్ర ప్రత్యామ్నాయాన్ని సృష్టించే చారిత్రిక కర్తవ్యాన్ని చేపట్టింది

ఎన్నికలకు పూర్వం, ఎన్నికల తర్వాత మార్క్సిస్టు నాయకత్వం, కమ్యూనిస్టుపార్టీని దెబ్బగొట్టాలని, సంకుచిత, పాక్షిక స్వార్థంతో పని చేస్తున్నది తప్ప, దేశ భవిష్యత్తుకు ఎట్టి మార్గాన్ని నిర్దేశించటంలేదు తన రాజకీయ దివాళా కోరుతనాన్ని అడుగడుగునా నిరూపించుకుంటున్నది.

కమ్యూనిస్టుపార్టీపై గుడ్డి ద్వేషంతో ఆంధ్రలో ఐక్యతను విచ్ఛిన్నంచేసి కాంగ్రెసు గెలుపుకు తోడ్పడ్డది కేరళ, బెంగాల్ రాష్ట్రాలకు మాత్రమే ప్రధానంగా పరిమితమైన పార్టీగా రూపొందింది ఆంధ్రలో నైతం, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమానికి పునాదిగా పుడిన తూర్పుగోదావరి, ఖమ్మంవంటి జిల్లాలలో గణనీయంగా పరాజయం పొందింది

ఇప్పుడు తప్పనిసరై, ఏ ఒక్క ప్రతిపక్ష పార్టీ తనకు తానై కాంగ్రెస్‌ను ఓడించలేదని ఆ పార్టీ నాయకత్వం అంగీకరిస్తున్నది ఐక్యతఉంటే ఆంధ్రలో నైతం కాంగ్రెసు మైనారిటీపార్టీ ఐఉండేదని పేర్కొంటున్నది.

ఎన్నికలకు పూర్వం కమ్యూనిస్టుపార్టీ పదే పదే ఈ మాటలను పునరుద్ఘాటించింది ప్రతిపాదనలను చేసింది. ఆ ప్రాతిపదికపై స్నేహహస్తాన్ని చాచింది.

కాగా ఆనాడు పైహితవచనాలను మొండిగా నిరాకరిస్తూ, మార్క్సిస్టు నాయకత్వం, కమ్యూనిస్టుపార్టీని ఓడిస్తానంటూ బయలుదేరింది ఫలితాలు ఎలా ఉన్నాయో వేరే చెప్పనక్కరలేదు.

మాటలలోనైనా మార్క్సిస్టు నాయకులు నేడు అంగీకరిస్తున్న కొన్ని వాస్తవాల ప్రాతిపదికపై ఐక్య కార్యాచరణకు కృషి చేయాలంటే, కమ్యూనిసుపార్టీపై గుడ్డి విద్వేషాన్ని రెచ్చగొట్టే తమ విధానాన్ని, మార్క్సిస్టు నాయకత్వం వదలుకోవాలి

సిద్ధాంత, రాజకీయ విభేదాలను విద్వేష ప్రచారంతో ప్రమేయం లేని పద్ధతిలో వివరించటం నేర్చుకోవాలి

అట్టి సూచన లేవీ ఆ పార్టీ నాయకత్వం చేసిన తీర్మానంలోగాని, నాయకులవివరణలలో గాని కనపడటం లేదు

ప్రత్యేకకార్యాచరణకు టెలిఫోన్ ఉద్యోగుల సంసిద్ధత

విజయవాడ బ్రాంచి క్లాస్ 4 ఇంజనీరింగ్ ఉద్యోగుల వార్షిక మహాసభ తీర్మానం

విజయవాడ, మార్చి 17

ఓవర్‌టైమ్ అలవెన్స్‌లు, మెడికల్ బిల్లుల చెల్లింపు సమస్యలు సకాలంలో సంతృప్తికరంగా పరిష్కారంగాక పోతే మే 15 వ తేదీనుండి ప్రత్యక్ష కార్యవరణకు పూనుకోవాలనివిజయవాడ బ్రాంచి టెలిఫోన్ ఇంజనీరింగ్ ఉద్యోగులయూనియన్(క్లాస్4, లైన్‌స్టాఫ్) 12 వ వార్షిక మహాసభ తీర్మానించింది.

మహాసభ ప్రారంభ సమావేశానికి సర్కిల్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. యల్. నరసింహం అధ్యక్షతవహించారు.

రీజినల్ ఇంజనీర్ శ్రీ టి. సుబ్రహ్మణ్యం సమావేశాన్ని ప్రారంభించారు. ఉద్యోగులు పేర్కొన్న 6వ పే కమిషన్ బిల్లుల, మెడికల్ బిల్లుల సమస్యను సత్వరం పరిష్కరించడానికి యత్నిస్తానని అన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించటంలో విజయవాడ రీజినల్, అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యి వైఖరిని సర్కిల్ కార్యదర్శి శ్రీ ఎమ్. జనార్దనం తీవ్రంగా ఖండించారు.

అసిస్టెంటు యింజనీర్లు శ్రీ కె నరసింహన్ (బంగ్స్) శ్రీ యమ్. యస్. కిషనన్ (పోస్ట్)సూచనామహాసభలో మాట్లాడారు.

శ్రీయమ్. జనార్దనం అధ్యక్షతన ప్రతినిధుల సభ వార్షిక నివేదికను, యూనియన్ ఆదాయ వ్యయాల లెక్కలనుఆమోదించింది.

నూతన కార్యవర్గం

నూతన సంవత్సరానికి ఈ క్రిందివారితో కార్యవర్గాన్ని యీ మహాసభ ఎన్నుకున్నది.

అధ్యక్షులు: శ్రీ సి. విరల్‌మూర్తి.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎ. గోపాలరావు, చెల్లయ్య.

కార్యదర్శి: శ్రీ ఎ. జి. కోటేశ్వరి.

సహాయ కార్యదర్శి: శ్రీ కె. వెంకటేశ్వర్లు.

కోశాధికారి శ్రీ యల్. సి. హెచ్. సత్యం

సహాయకోశాధికారి: శ్రీ వి. దేవదానం.

ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ కె. సర్వేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వి. అర్జున్, ఎ. వెంకటేశ్వర్లు, యస్. వరప్రసాదరావు, సి. హెచ్. యిమానియేల్, యస్. అగస్టస్, పి. శివప్రసాద్, పి తన కారావు.

కోర్టుపక్షులవాచన

వెనుకటికి ఒక కోడు నక్కి బోనులో ఎక్కి.

"నేను నిజమే చెబుతాను. అసత్యం పలకను" అనే వాక్యంలోని అనే మాటను కీర్తనం తీస్తూ అర్థోక్తి రూపకి ఆ విధంగా రెండర్థాలను స్ఫురింప చేయగలిగాను గదా అని తన తెలివితేటలకు తానే మురిసిపోయాడట.

శ్రీ నంబూద్రిపాద్ మాటలకు జనశక్తిలో మార్చి 17న ఒక వ్యాఖ్యాత ఇచ్చిన వివరణ అలాగే ఉంది.

"శ్రీమతి ఇందిరాగాంధి తన తండ్రితో పాటు అత్యున్నతవాది అని పేరు గాంచింది" అని నంబూద్రిపాద్ అన్నారంటే ప్రజలు అలా అనుకుంటున్నారనే తప్ప ఆ భావంతో నంబూద్రిపాద్ ఏకీభవిస్తున్నాడని ఎక్కడా లేదే అని ఈ వ్యాఖ్యాత వివరణ.

అలా గోడమీది పిల్లివాటంగా, కోర్టులో సాక్ష్యమిస్తున్నట్లు శ్రీ నంబూద్రిపాద్ ఎందుకు చెప్పవలసివచ్చింది. ప్రజల అభిప్రాయంలో ఆయన ఏకీభవించడంపోతే, అదొక పొరపాటని, భ్రమఅని అనుకుంటే ఆసంగతి ధైర్యంగా స్పష్టంగా ఎందుకు చెప్పలేదు జనశక్తి వ్యాఖ్యాతలకు అనిపించకపోయింది?

* * * *

అదే వ్యాఖ్యలో ఆంధ్ర శాసనసభలో శ్రీ సుందరయ్య మాటలూ ఉన్నాయి.

"1954 లో ఆవడికాంగ్రెసు సమావేశంలో చేసిన సోషలిజం తీర్మానాన్ని...సమం ఇంత వరకూ అమలు జరపనిమాట నిజమే"— 'సమం' అని శ్రీ సుందరయ్య ఎందుకు అనవలసి వచ్చింది? శాసన సభలోని కాంగ్రెస్ నాయకుల నుద్దేశించి 'మీరు'అని అనే ధైర్యం లేకపోయిందా?

"శ్రీ నెహ్రూగారు మనముందు పెట్టిన కర్తవ్యాలను నెరవేర్చడానికి సర్వ విధాలా కృషి చేయాలి మా పార్టీవారు ఆ ఆశయాలు నెరవేర్చేదానికోసం కాంగ్రెస్సులో కృషి చేస్తాము, అందుకోసం అన్ని పార్టీలతో, అన్ని శక్తులతో కలిసి పనిచేస్తామని చెబుతున్నాను."

ఇంతకంటే 'రివిజనిజం'ఇంతేం కావాలి? నెహ్రూ ఆశయాలకోసం తాము తమ పార్టీ కృషి చేస్తుందట.

ఆవడిపోషలిజం ద్వారా ప్రజలలోకాంగ్రెసుపట్లభ్రమలనుమాత్రమే నెహ్రూ కల్పిస్తున్నాడని శ్రీ సుందరయ్య ఎందుకు అనాడు చెప్పలేక పోయాడు?

ఏవో వాస్తవాలను నిరూపిస్తున్నట్లు జనశక్తి వ్యాఖ్యాత ఇచ్చిన సుదీర్ఘ ఉల్లేఖనలే, శ్రీ పేసులవలె శ్రీకృష్ణ తన వ్యాసంలో నిరూపించిన అంశాన్ని ధృవపరుస్తున్నాయి. జనశక్తి వ్యాఖ్యాత కృషి అంతా ఎదురు తన్నింది.

మన ప్రణాళికల తీరుకు ఎన్నికల ఫలితాలొక సవాలు

మాజీ హోం మంత్రి శ్రీ జి. నందా ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 16

పేదరికం, నిరుద్యోగం నివారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు అనుసరించిన ప్రణాళికల తీరుకు నాల్గవ సాధారణ ఎన్నికల ఫలితాలు సవాలు వంటివని మాజీ హోంమంత్రి నందా ఈ రోజు యిక్కడ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికలవల్ల ధరలు పెరిగి, ఆహారకొరత ఏర్పడి, నిత్యావసర వస్తువులు సవ్యంగా లభ్యంగాక పోవటంతో సామాన్య ప్రజానీకం ఇటువంటి తీర్పు యిచ్చిందని అన్నారు.

మన ఆశలకు—ప్రజల కష్ట సహిష్ణతకు అభావం ఏర్పడిందని అన్నారు.

మంచి భవిష్యత్ కోసం ఇప్పుడు మన ప్రజలు ఏ మేరకు త్యాగం చేయగలరు? కష్టాలు అనుభవించగలరు? అనే అంశాలపై సరియైన అంచనా అవసరమని చెప్పారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ధరల పెరుగుదల అనివార్యమని వాదించినా, ధరల పెరుగుదలకు తగ్గ అభివృద్ధి వుండాలని హెచ్చరించారు.



దీనికేమంటారు?

మార్చి 11వ తేదీ ఎకనామిక్ పొలిటికల్ వీక్లీలో శ్రీ భార్గవా అను రచయిత తమ పార్టీపై చేసిన వ్యాఖ్యను యోగ్యతా పత్రంగా జనశక్తి మార్చి 16 వ తేదీ సంచికలో ప్రచురించుకుని మురిసిపోయింది అదే పొలిటికల్ ఎకనామిక్ వీక్లీ, అదే సంచికలో కలకత్తాలేఖ పేర వెలువడిన వ్యాఖ్యలో, పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు నాయకత్వం తమ అంచనాలు తల్లక్రిందులు కాగా, ప్రజా ఒత్తిడికి లొంగి ఐక్యసంఘటన మంత్రివర్గంలో చేరక తప్పలేదని చేసిన వ్యాఖ్యపై జనశక్తివారేమంటారో – ఇక చదవండి.

"అలియమైన ప్రజాతీర్పు ఫలితంగా పశ్చిమ బెంగాల్ మాత్రమే కాదు, కాంగ్రెసులో బెంగాల్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం, అధికారంలోకివచ్చింది. ఈప్రభుత్వంలో భాగస్వాములౌతున్న పార్టీల అంచనాలకూ, ఆకాంక్షలకూ పూర్తి విరుద్ధంగానే ఇది జరిగింది. ఇంతటి ఆలస్యంగా అధికారంలోకి ఒక ప్రభుత్వం రావడం చాలా అరుదు.

ఈ మిశ్రమ మంత్రివర్గంలో పెద్దపార్టీ అయిన మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలో అత్యధికభాగం ఎన్నికల పూర్వం జరిగిన సంప్రదింపులలో. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పడుతుందని తమ పార్టీ భావించడం లేదని స్పష్టంగా ప్రకటించిఉంది

రాష్ట్ర శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా తమ పార్టీని సంఘటిత పరచుకొనడం, (తద్వారా శాసనసభ వెలువలకూడా) కమ్యూనిస్టుపార్టీకి సాధ్యమైనంత ఎక్కువ నష్టం కల్పించడం మార్క్సిస్టుపార్టీ వ్యూహమనేది స్పష్టం.....

రాష్ట్రంలో ఏర్పడిన రెండు కాంగ్రెస్ వ్యతిరేక సంఘటనలూ పరస్పరం తమ ఓట్లను దీబ్బుకొనడంద్వారా 39 శాసన సభా స్థానాలనూ, 6 లోక్‌సభా స్థానాలనూ పోగొట్టుకున్నప్పటికీ 230 స్థానాలుగల రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసుపార్టి 127 స్థానాలు మాత్రమే సంపాదించుకొని మైనారిటీ పార్టీగా దిగజారింది. (1962 శాసనసభలో 250 స్థానాలలో 156 స్థానాలు కాంగ్రెస్ గెలుపొందింది.) మొత్తం 40 లోక్‌సభా స్థానాలలో 14 స్థానాలను మాత్రమే కాంగ్రెస్ దక్కించుకొన్నది. (1962లో 36 లోక్‌సభ స్థానాల్లో 22 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్నది.)

ఐక్యతా వెల్లువ

కాంగ్రెసేతరప్రభుత్వస్థాపనను అనివార్యం చేసింపెనిటీ కేవలం ఎన్నిక ఫలితాలు

"1954 లో ఆవడికాంగ్రెసు సమావేశంలో చేసిన సోషలిజం తీర్మానాన్ని...సమం ఇంత వరకూ అమలు జరపనిమాట నిజమే"— 'సమం' అని శ్రీ సుందరయ్య ఎందుకు అనవలసి వచ్చింది? శాసన సభలోని కాంగ్రెస్ నాయకుల నుద్దేశించి 'మీరు'అని అనే ధైర్యం లేకపోయిందా?

"శ్రీ నెహ్రూగారు మనముందు పెట్టిన కర్తవ్యాలను నెరవేర్చడానికి సర్వ విధాలా కృషి చేయాలి మా పార్టీవారు ఆ ఆశయాలు నెరవేర్చేదానికోసం కాంగ్రెస్సులో కృషి చేస్తాము, అందుకోసం అన్ని పార్టీలతో, అన్ని శక్తులతో కలిసి పనిచేస్తామని చెబుతున్నాను."

ఇంతకంటే 'రివిజనిజం'ఇంతేం కావాలి? నెహ్రూ ఆశయాలకోసం తాము తమ పార్టీ కృషి చేస్తుందట.

ఆవడిపోషలిజం ద్వారా ప్రజలలోకాంగ్రెసుపట్లభ్రమలనుమాత్రమే నెహ్రూ కల్పిస్తున్నాడని శ్రీ సుందరయ్య ఎందుకు అనాడు చెప్పలేక పోయాడు?

ఏవో వాస్తవాలను నిరూపిస్తున్నట్లు జనశక్తి వ్యాఖ్యాత ఇచ్చిన సుదీర్ఘ ఉల్లేఖనలే, శ్రీ పేసులవలె శ్రీకృష్ణ తన వ్యాసంలో నిరూపించిన అంశాన్ని ధృవపరుస్తున్నాయి. జనశక్తి వ్యాఖ్యాత కృషి అంతా ఎదురు తన్నింది.

పెకింగ్ నుండి రెడ్‌గార్డులఅదృశ్యం

టోక్యో, మార్చి 16

రెడ్‌గార్డుల్ని తమతమ యిళ్ళకు తిరిగి వెళ్ళిపోవలసిందిగా చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ గత వారం రోజులుగా చేస్తూ వచ్చిన విజ్ఞప్తుల, ఆదేశాల కారణంగా పెకింగ్‌నుండి రెడ్‌గార్డులంతా పూర్తిగా అదృశ్యమై పోయారు.

ఆసా హీషింబున్ పెకింగ్ విలేకరి నేడు పంపిన సమాచారంలో పై విధంగా తెలియజేశాడు. పెకింగ్ నుండి రెడ్‌గార్డులు వెళ్ళిపోవడంతో, కొన్ని నెలలుగా అక్కడ కొనసాగుతున్న అరాచక పర్యవసానాలు సద్దుమణిగాయనీ, అస్తవ్యస్తమైనరీతి లివాన్‌చే వ్యతిరేక ప్రదర్శనలు తప్పితే, పట్టణంలో వాతావరణం మామూలుగా వుందనీ తెలియజేశాడు.

రెడ్‌గార్డులతో బస్సులు క్రిక్కిరిసి లేకపోవడం వల్ల ప్రజలు బస్సుల్లో స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారు. మార్కెట్లో కూరగాయలు బాగా దొరుకుతున్నాయి. దుకాణాల్లో నవలలు, చరిత్ర పుస్తకాలు, యితర సాహిత్యం దొరకడం లేదు.

అధికారం కోసం పెనుగులాట

సోఫియా, మార్చి 16

టిబెట్‌లో మావో అనుకూల వర్గాలకు, వ్యతిరేక వర్గాలకు మధ్య అధికారంకోసం భయంకరమైన పోరాటం జరుగుతోందని బల్గేరియా వార్తా సంస్థ టిబెట్ వార్తా పత్రికలోని రిపోర్టును నేడు తెలియజేసింది.

కార్మికవర్గ విప్లవవాదులకు, విప్లవ కార్యకర్తలకు, విముక్తి సేనలకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకోవటం విప్లవ వ్యతిరేకులు ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆ పత్రిక ప్రచురించినట్లు తెలియజేసింది.

రెడ్‌గార్డుల సంతోషం

చైనా సాంస్కృతిక విప్లవంలో కాంటన్ సైనికులు కలుగచేసుకున్నందుకు వేలాది రెడ్‌గార్డులు, కార్మికులు కాంటన్ వీధులలో రెండవరోజు నేటికూడా ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

కాంటన్, క్వాంగ్‌టుంగ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కమిటీలను పర్యవేక్షించడానికి సైనిక కంట్రోలు కమిషన్లను నెలకొల్పినట్లు నిన్న కాంటన్ సైన్యం ఒక ప్రకటన చేసింది

పెకింగ్‌లో గత వారం నుండి ప్రభుత్వ నాయకులను విమర్శిస్తూ వాల్‌పోస్టర్లు ప్రదర్శించడం నిషేధం చేయబడింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, వ్యవసాయ నిపుణుడు, ఉపప్రధాని అయిన తాన్ చెన్ లిన్ సాంస్కృతిక విప్లవాన్ని వ్యతిరేకించినట్లు ఆరోపించారు.

కొన్ని వాల్‌పోస్టర్లలో తాన్ చెన్ లిన్‌ను విమర్శించినందుకు రెడ్‌గార్డులను ప్రశంసించారు.

పోలిట్ బ్యూరో సభ్యుడు, ఉపప్రధాని లిన్ పియాన్ లిన్‌పి, మరొక పోలిట్ బ్యూరో సభ్యుడు లీపూ చున్‌ను విమర్శిస్తూ వాల్‌పోస్టర్లు ప్రకటించారు.

చైనా సైనికుల విజ్ఞప్తి

దేశంలో కొనసాగుతున్న అధికార పెనుగులాటలో పౌర సైనికులు సైన్యానికి తోడ్పడాలని చైనా సైన్యం నేడొక విజ్ఞప్తిచేసింది.

దక్షిణ చైనాలోని మావో వ్యతిరేకులను తుడిచి పెట్టేందుకు ఉత్తర చైనానుండి క్వాంటుంగ్‌కు కిలకల సైనికులను సంపినట్లు మాస్కో రేడియో తెలియజేసింది.

కాంటన్‌లో ప్రజలకు, సైనికులకు మధ్య ఘర్షణలు జరిగాయనీ, అనేక మంది ఆ ఘర్షణలలో చనిపోయారనీ, వాలసుంది గాయపడ్డారనికూడా తెలియజేసింది.

ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్, క్యాంటుంగ్ రాష్ట్రాల్లో పార్టీ, సెక్యూరిటీ బ్యూరోల అధికారాలను వైన్యం స్వాధీనం చేసుకొన్నట్లు మాస్కో రేడియో తెలియజేసింది.

పెకింగ్‌లో ఘర్షణలు

అధికారంలోని వివిధ నాయకులను బలపరుస్తూ పెకింగ్‌లో వివిధ ముఠాలు ఘర్షణలకు తలపడుతున్నాయి.

నిన్న ఇళ్ళపై ప్రదర్శించిన, వాల్ పోస్టర్లలో డిప్యూటీ ప్రధాని, ఆర్థిక మంత్రి లిన్పాన్ యియన్‌పి, మాజీ విదేశీ మంత్రి యూచియుపిని విమర్శించారు.

ఒక పోస్టర్లో ఇద్దరు మంత్రులను అంటించి చంపాలనీ, మరొక పోస్టర్లో వారిద్దరూ మావో అనుచరులనీ ప్రకటించారు.

లోక్‌సభలో లోహియా ప్రమాణ స్వీకారం

వివాదాస్పద వాతావరణంలో

న్యూఢిల్లీ, మార్చి 18

సవాలుగా పరిణమించిన వివాదాస్పద వాతావరణంలో లోక్‌సభలో నేటి మధ్యాహ్నం పోటీపడ్డ నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం చేస్తూ రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలననుగురించి, ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు నెలకొల్పిన తీరు గురించి విమర్శ ప్రారంభించారు.

"మీరు ఎన్ని ఓట్ల మెజారిటీతో నెగ్గారు"అని ఒక కాంగ్రెస్ సభ్యుడు లోహియాని రెచ్చగొడుతూ సవాలు చెయ్యడంతో కాంగ్రెసు సభ్యులందర్నీ చూసింది. "మీ అందరి సంఖ్య కంటే ఎక్కువ ఓట్లతోనే గెలిచాను"అని లోహియా సమాధానం చెప్పారు.

రెండు పార్టీలు: రెండు అవగాహనలు

భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీలు రెండూ – రెండు అవగాహనలతో, రెండు అంచనాలతో, రెండు దృక్పథాలతో నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో పాల్గొన్నాయి

ఎన్నికలు ముగిశాయి ఎన్నికల ఫలితాలు వెలువడినవి. ఆ రెండింటిలో ఏ అవగాహన, ఏ అంచనా, ఏ దృక్పథం సరియైనదని ఫలితాలు నిరూపిస్తున్నాయి.

"ఈ పర్యాయం అత్యంత తీవ్రమైన, క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల మధ్య ప్రజలు నేడు ఎన్నికలలో పాల్గొన బోతున్నారు. మౌలికమైన, విప్లవాత్మకమైన మార్పులకు నేడు నిస్సంశయంగా ప్రజల మనోభావం అనుకూలంగా వుంది."

[భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక, తెలుగు ప్రతి, [3 వ పేజీ]

"లక్షలాది ప్రజలను కదుపు కాటకాలకు గురిచేసిన విధానాలకు, సాధారణ పౌరుని ప్రాథమిక హక్కులను హరించివేస్తున్న విధానాలకు, పోలీసు లాఠీచట్టము ప్రదానపట్టంగా తయారుచేసిన విధానాలను ప్రజలు తమ ఆమోద ముద్ర వేస్తారా? ఇదే ఈ నాడు ప్రజల ముందున్న సమస్య."

[మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక, తెలుగు ప్రతి, మొదటి పేజీ]

మౌలికమైన, విప్లవాత్మకమైన మార్పులకు ప్రజల మనోభావం పూర్తి అనుకూలంగా వుందని ఒక అవగాహన వక్కాణిస్తున్నది. కాంగ్రెసు దుష్ట విధానాలకు ప్రజలు ఆమోద ముద్రవేస్తారా అని మాత్రమే మరొక అవగాహన ప్రశ్నిస్తున్నది.

★

ఈ రెండు అవగాహనలనుండే రెండు లక్ష్యాలు రూపొందాయి.

"...అన్ని ప్రజాస్వామిక అభివృద్ధికర శక్తుల విశాల సంఘటనకు ప్రాతినిధ్యంవహించే ప్రజాస్వామిక ప్రజాప్రభుత్వాన్ని కాంగ్రెసు స్థానంలో ప్రతిష్ఠించవలసివుంది. అప్పుడే జాతి జీవితంలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమవుతుంది..."

(కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక, 8 వ పేజీ)

"రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు గుత్తాధికారాన్ని వీలైనన్ని రాష్ట్రాలలో తొలగించాలని, ప్రజాస్వామిక ప్రతిపక్షాలబలాన్ని పెంచాలని, కేంద్రంలోను, రాష్ట్రాలలోను భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) బలాన్ని పెంచాలనిమాపార్టీ కోరుతున్నది."

(మార్క్సిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక, 39 వ పేజీ)

అన్ని ప్రజాస్వామిక, అభివృద్ధికర శక్తుల విశాల సంఘటన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ స్థానంలో ప్రతిష్ఠించాలని ఒక పార్టీ స్పష్టంగా వక్కాణించగా, రెండవపార్టీ అస్పష్టమైన రీతిలో స్థూలంగా కాంగ్రెసు గుత్తాధికారాన్ని వీలైనన్ని రాష్ట్రాలలో తొలగించాలని, కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రతిపక్షాల బలాన్ని, ముఖ్యంగా తమ పార్టీ బలాన్ని పెంచాలని ఉద్ఘాటించింది.

★

నాల్గవ సార్వ

ప్రజల సహకారంతో నూతన కర్తవ్యాల నిర్వహణకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ దృఢ దీక్ష

పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారిగా కాంగ్రెసేతర ప్రగతి శీల ప్రభుత్వం మార్చి 25న ఏర్పడడంతో గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాగించిన దుష్పాలనకు స్వస్తి జరిగింది.

రాష్ట్రభవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం ఎంతో నిరాడంబరంగా జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ. ఆయన సహచరులు శ్రీయుతులు జ్యోతిబాసు, హేమార్ వసు, లహిరి, హేమంతబాసు, పి. సి. ఘోష్, మహంగీర్ కబీర్‌లు ఆరోజు ప్రమాణస్వీకారం చేశారు. దీనితో పశ్చిమబెంగాల్ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమయిందని చెప్పవచ్చు. ఎంతకంటే ఇకముందు రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రజల సంకల్పానికి నిర్ణాయక పాత్ర వుంటుంది.

తమ ఆధ్యాదేశాంశ కార్యక్రమంలోని విధానాలను అమలు జరపడానికి ప్రభుత్వం కేవలం ప్రభుత్వం మైననే ఆధారపడకుండా అన్ని స్థాయిలలోనూ, అన్ని స్థాయిలలోనూ ప్రజల క్రియాత్మక సహకారాన్ని, సాహచర్యాన్ని పొందడానికి కృషిచేస్తుందని మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసిన 14 రాజకీయ పార్టీల ఐక్యసంఘటన నిర్వాందంగా ప్రకటించింది

కలకత్తా మైదానంలో మార్చి 1 న ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఐక్య సంఘటన ఈ వాగ్దానం చేసింది,

అది సత్యకాదు. మానవ మహాసముద్రం గతంలో అసాధారణమైన గొప్ప గొప్ప బహిరంగ సభలు జరిగిన కలకత్తా మైదానంలో కూడ ఇటువంటి స్థభ ఎన్నడూ జరగలేదు.

వ్యవధి లేనందువల్ల సభకై ముందుగా తగిన ఏర్పాట్లు జరగలేదు కాని లక్షల సంఖ్యలో వచ్చిన ప్రజలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో వ్యవహరించారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ప్రగతిశీల ప్రభుత్వాన్ని ఏర్పరచడానికై వామపక్షాలన్నీ ఐక్యం అయ్యేలా చేసింది ప్రజల తీర్పే సభలో ప్రసంగించిన ఐక్య సంఘటన నాయకులందరూ పశ్చిమ బెంగాల్ ప్రజలు నిర్వహించిన పాత్రను వేనోళ్ల కీర్తించారు. సభకు అధ్యక్షత వహించిన అజయ్‌ముఖర్జీ ఈనాటు నిజమైన విజేతలు ప్రజలేనన్నారు.

బెంగాల్ ప్రజల విప్లవ సంప్రదాయాలను గురించి ప్రస్తావిస్తూ, అటువంటి ప్రజలు పెడదోవపట్టిన కాంగ్రెస్‌ను సైతం సహించలేకపోవడం సహజమేనన్నారు. తమ ఓటు హక్కు ద్వారా వారు ఒక నూతన విప్లవమే ప్రారంభించారన్నారు.

ఐక్యసంఘటనలోని వివిధ రాజకీయ పార్టీలలో సిద్ధాంత భేదాలున్నప్పటికీ, కోట్లాది ప్రజల ఆదేశాన్ని శిరసావహించి ఐక్యంకాక తప్పలేదనే విషయాన్ని నొక్కి చెప్పారు.

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల్లో పనుకి జరిపినవారికి ఉద్యోగాలు ఇవ్వడానికి వీలుగా ఒక సెలక్షన్ బోర్డును ఏర్పరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి శ్రీ టి. వి. థామస్ చెప్పారు.

పైఉద్యోగాల్ని పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు సమర్పించడానికి సర్వీసు కమిషన్ చట్టాన్ని సవరించాలనీ, కొన్ని కష్టాలు వున్నాయని చెప్పారు. ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల్లో మేనేజ్‌మెంట్లే ఉద్యోగుల్ని నియమిస్తున్నారనీ, షెడ్యూల్డ్ కులాలతో సహా వెనుకబడిన వారికి ఉద్యోగాల్లో తగు ప్రాతినిధ్యం యివ్వడానికి జాగ్రత్తలు తీసుకోబడుతున్నాయనీ చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు

మెరుగుపడగలవని శ్రీ సంబూర్ప్రసాద్

మద్రాసు, మార్చి 16

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంబంధాలు మెరుగుపడే అవకాశం గోచరిస్తుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.యం.యస్. నంబూద్రిపాడ్ నేడిక్కడ చెప్పారు.

ఎన్నికల అనంతరం ప్రధానమంత్రి పంపిన సందేశాలు, చేసిన ప్రకటనల్లో ఇది స్పష్టమైందన్నారు. ఇందువల్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంబంధాలలో నూతన అధ్యాయం ప్రారంభమయిందనే ఆశాభావం గోచరించిందని ఆయన పత్రికలవారికి చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు రాష్ట్రంలో విజయాలు సాధించి అధికారం చేపట్టడం ప్రత్యేకంగా జరిగినదని, కొంత అభివృద్ధిని సాధిస్తాయని, జీవనమాత్రమని ఆయన ఒక ప్రశ్నకు జవాబివ్వడం.

కార్మికసమస్యల పరిష్కార సభ

బెంగాల్ కార్మిక మంత్రిచే ఏర్పాటు

కలకత్తా, మార్చి 16

కార్మికవర్గంయొక్క వివిధ సమస్యలను గురించి చర్చించే నిమిత్తం కేంద్ర ట్రేడ్ యూనియన్‌లన్నింటి ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్మిక మంత్రి ఏర్పాటుచేస్తున్నారు.

ఈ సమావేశం మార్చి 18 వ తేదీన జరుగుతుందనీ ఇందులో ఎ. ఐ. టి. యు. సి. ఐ. యన్. టి. యు. సి. హింద్ మజ్దూర్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హిందూ మజ్దూర్ పంచాయత్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ సుబోధ్ బెనర్జీ పత్రికలవారితో చెప్పారు.

కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు, పని పరిస్థితులను మెరుగు పరిచేందుకుగాను ట్రేడ్ యూనియన్‌ల నాయకుల సూచనలను తీసుకొనే నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతున్నారు

రిట్రెంచిమెంటు, లే ఆఫ్, జీవన వ్యయ సూచీలోని లోపాలు, ఇన్సూరెన్సు పథకం తదితర సమస్యలను కూడా సమావేశం చర్చిస్తుందని బెనర్జీ చెప్పారు.

బెంగాల్ మంత్రివర్గ బృందంతో 23 న ప్రధాని చర్చలు

కలకత్తా, మార్చి 16

మార్చి 23వ తేదీన పశ్చిమ బెంగాల్ మంత్రివర్గ బృందాన్ని రాజధానిలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కలుసుకుంటారని ప్రధాన మంత్రి సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీకి వచ్చిన టెలిఫోన్ సందేశంలో చెప్పబడింది.

కేరళకు 18 వేలటన్నుల బియ్యం

సరఫరాచేసేందుకు మద్రాసు ముఖ్యమంత్రి అంగీకారం

మద్రాసు, మార్చి 16

కేరళరాష్ట్రం తక్షణ అవసరాలను తీర్చే నిమిత్తం కేరళకు 18 వేల టన్నుల బియ్యాన్ని సరఫరాచేసేందుకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై అంగీకరించారు. ఈబియ్యం సరఫరా 4 లేక 5 వారాల్లో జరుగుతుంది.

రాష్ట్ర సచివాలయంలో నేటి సాయంత్రం కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైల మధ్య 90 నిమిషాలపాటు చర్చ జరిగిన అనంతరం మద్రాసు ఆహారమంత్రి శ్రీ కె. ఎ. మత్తైజగన్ పై ప్రకటన చేశారు, ఈచర్చల్లో ఆహారమంత్రికూడా పాల్గొన్నారు.

మద్రాసు, కేరళ, ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల మధ్య ఎగుమతి సహకారం ఉండాలనే విధానానికి ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారని శ్రీ మత్తైజగన్ పత్రికలవారితో చెప్పారు. ఈ విషయాన్ని చర్చించేందుకు త్వరలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలుసుకోవాలని ముఖ్యమంత్రులు తిరువనంతపురంలో నిశ్చయించుకున్నారని ఆయన చెప్పారు. ఏప్రిల్ చివరలో తిరిగి మద్రాస్, కేరళ ముఖ్యమంత్రులు తిరువనంతపురంలో కలుసుకోవాలని నిశ్చయించారని రాష్ట్ర ఆహారమంత్రి చెప్పారు.

మద్రాసు, కేరళ రాష్ట్రాలమధ్య సత్సంబంధాలను కొనసాగించే విషయం కూడా వారు చర్చించారు. కేరళ ముఖ్యమంత్రికి తన పూర్తి సహకారం నిస్తానని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై హామీ యిచ్చారు. ఉభయరాష్ట్రాల ఆహారమంత్రులు తరుచుగా సమావేశమౌతారు.

18 వేల టన్నుల ఆహార సరఫరా విషయమై జరిగిన చర్చల వివరాలను పత్రికలవారికి తెలియజేసేందుకు శ్రీ నంబూద్రిపాడ్ నిరాకరించారు. మద్రాసు, కేరళ సరిహద్దును సీలుచేస్తూ మద్రాస్ ప్రభుత్వం చేసిన ప్రకటన కేరళకు వ్యతిరేకంగానైనా ఉపయోగకరమా అన్న ప్రశ్నకు నంబూద్రిపాడ్ జవాబిస్తూ ఇదేమీ మద్రాసు ప్రభుత్వ నూతన చర్య కాదన్నారు. ఇది లోగడనే ఉన్నదనీ, మేము కూడా సీలు చేశామనీ ఆయన అన్నారు.

కేరళరాష్ట్ర ఆహారధాన్యాల అవసరాల కోసం రాష్ట్రం ఆర్జిస్తున్న విదేశీ మారక ద్రవ్యంలో కొంతభాగాన్ని ఇవ్వాలని మరుక్షణం కేంద్రాన్ని కోరుతున్నారుగదా! అని అడిగిన ప్రశ్నకు ఈయన సమాధానమిస్తూ తానేమీ ప్రార్థించటంలేదనీ, రాష్ట్రంలోని అధిక భాగం భూమి వాణిజ్యపంటలకు వినియోగిస్తున్నందున తగినంత ఆహారాన్ని రాష్ట్రప్రజలు ఉత్పత్తి చేయలేకపోతున్నారన్నారు.

శ్రీయుతులు అన్నాదురై, నంబూద్రిపాడ్‌ల చర్చల అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్న నడీజలాల విషయాన్ని ఆయన వ్రస్తావిస్తూ ఆసమస్యను గురించి చర్చించాలని తాము నిర్ణయించుకున్నామన్నారు.

సభలు-సమావేశాలు

తూర్పుగోదావరిజిల్లా రాజోలుతాలూకా ఆదరణీయుల స్మారకసభ తేది 20-3-67 సోమవారం రాత్రి 9 గంటలకు లక్కవరం గ్రామంలో జరుగుతుంది. ఉపన్యాసకులు : శ్రీ పేసులపల్లి శ్రీ కృష్ణరావు (రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు) శ్రీ అల్లూరి వెంకట్రాయుడుగారు (జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి)

* * *

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం యీ నెల 19, 20 వ తేదీలలో కొత్తగూడెంలో జరుగుతుందని ప్రకటించి, అధ్యాపకులు సంబంధించినవి, అనివార్య కారణాల వల్ల సమావేశం వాయిదావేసి, యిదేనెల 22, 23 వ తేదీలలో కొత్తగూడెంలోనే వరుసగా 1.00 లకు జరుగుతుంది. యీ మార్పును సభ్యులు గమనించి ఆలోచన సమావేశంలో హాజరుకాగలరని కార్యదర్శి కోరుతున్నారు.

* * *

ఉత్తర నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం యీ నెల 25 వ తేదీన 26 వ తేదీన జిల్లా సమితి సమావేశం; 27 న కార్యకర్తల సమావేశాలు, కమ్యూనిస్టు సమితి సమావేశం కనుగిరిలో జరుగుతాయి. అన్ని సమావేశాలకు [illegible] కె. యల్లమందారెడ్డి హాజరవుతారు.

రాజస్థాన్

రాష్ట్రపతిపాలన విధింపుపై కాంగ్రెస్ సభ్యుల తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, మార్చి 16

రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన విధింపును కొంతమంది కాంగ్రెస్ సభ్యులు నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విమర్శించినట్లు తెలుస్తున్నది. రాజస్థాన్ పరిస్థితిని సమావేశం చర్చించింది, శాసనసభ ద్వారా పార్టీల బలాబలాలను పరీక్షించకుండా ప్రభుత్వ ఏర్పాటును గురించి గవర్నర్‌కు సలహా లిచ్చే అధికారం కేంద్రానికి లేదని కొంత మందిసభ్యులుగట్టిగావాదించినట్లుతెలుస్తున్నది.

పార్టీల బలాబలాలను నిర్ణయించుటలో ఇండిపెండెంట్‌లుఅనుసరించే వాత్రమనుగురించి ఒక సభ్యుడు లేవనెత్తినట్లు తెలుస్తున్నది.

సంయుక్తదళ్‌కుచెందిన 93 మంది శాసన సభ్యులు నిన్నటి రోజున రాష్ట్రపతి ఎదుట హాజరయిన విషయం ఈ సమావేశంలో ప్రస్తావింపబడింది.

ప్రధాన మంత్రి శ్రీమతి యస్. కె. ఠాకూర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాజస్థాన్ పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ వివరించారు.

పార్టీ వెనుక సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని శ్రీ మొరార్జీదేశాయ్ సభ్యులను కోరినట్లు తెలుస్తున్నది. ఆయన సలహాసమీక్షించి పార్టీ ప్రతినిధి సమావేశ విషయాలను పత్రికల వారికి వెల్లడించలేదు.

రాష్ట్రపతితో రాజస్థాన్ గవర్నర్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 17

రాజస్థాన్ గవర్నర్ డా॥ సంపూర్ణానంద్ నేడిక్కడ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కల్సుకొని అరగంటపాటు చర్చలు జరిపారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన నెలకొల్పిన అనంతరం రాష్ట్రంలోని పరిస్థితిని గురించి ఉభయులూ చర్చించినట్లు తెలుస్తున్నది.

ఆ తర్వాత నేటి సాయంత్రం గవర్నర్ సంపూర్ణానంద్ జైపూర్ కు విమానంలో బయలుదేరి వెళ్ళారు.

బెంగాల్‌లో నిరంకుశ శాసనానికి స్వస్తి

త్వరలోనే డిటెన్యూలందరినీ విడుదల చేస్తామని మంత్రి సోమనాథ లాహిరీ ప్రకటన

కలకత్తా, మార్చి 16

పశ్చిమ బెంగాల్‌లో లోగడ కాంగ్రెసు ప్రభుత్వం జారీచేసిన నిరంకుశమైన భద్రతా ఆర్డినెన్సును ఉపసంహరించడానికి వామపక్ష ప్రభుత్వం నిర్ణయించినదని రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సోమనాథలాహిరి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు

కనుక ఈ ఆర్డినెన్సును శాసనంగా మార్చడానికి వామపక్ష ప్రభుత్వం శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టే సమస్య లేదని కూడా ఆయన అన్నారు.

1966 లో అంతం కావలసిన పశ్చిమ బెంగాల్ భద్రతా చట్టానికి ప్రాణంపోస్తూ, కాంగ్రెసు ప్రభుత్వం ఆర్డినెన్సును లోగడ జారీ చేసిన సంగతి 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

ఈ నిరంకుశ శాసనం క్రింద నిర్బంధించబడిన డిటెన్యూల పేర్ల జాబితాలు అందరూనే వారందరి విడుదలకు ఉత్తర్వులు జారీచేస్తామని ఆయన తెలిపారు.

బెంగాల్ శాసనసభలో కాంగ్రెస్ వాకౌట్

కలకత్తా, మార్చి 18

ఐక్య సంఘటన సభ్యులు తమని శాసన సభ ప్రాంగణంలో అవమాన పరుస్తున్నారనే సాకుతో బెంగాల్ శాసనసభలోని 127 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు ఈరోజు వాకౌట్ చేశారు.

శాసనసభ సమావేశం ప్రారంభంకాగానే వారి తర్కకు పూనుకున్నారు.

శాసనసభ సమావేశం ప్రారంభంకాగానే కాంగ్రెస్ పక్షనాయకుడు శ్రీ కె. యస్. రాయ్ గుప్తా మాట్లాడుతూ శాసనసభ భవనంలో సభ్యులు కాని బయటి వ్యక్తులు చాలా మంది వున్నారని, దానివల్ల తమ పనికి ఆటంకం కల్గుతున్నదని ఫిర్యాదు చేశారు.

సభ్యుల పనికి ఆటంకం కల్గించినట్లుగాగాని లేదా అవమానపరచినట్లుగానిని నిర్దిష్టమైన ఆరోపణ చేస్తే తగు చర్యలు తీసుకుంటానని, శాసనసభ్యుల హక్కుల రక్షణ విషయంలో ఏమాత్రం జంకనని స్పీకర్ చెప్పారు.

అంతట కాంగ్రెస్ సభ్యులు నిర్దిష్ట ఆరోపణ చేయకుండా సభను వదలి వెళ్ళిపోయారు.

వెంటనే సభ కొద్దిసేపు వాయిదాపడింది. స్పీకర్ శాసనసభలోని ఏడవ పక్షనాయకుల్ని సమావేశపర్చి చర్చలు జరిపారు. తిరిగి సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ సభ్యులు వచ్చి సభలో కూర్చున్నారు.

లోడేపల్లి ఎరువుల ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

రెండవరోజు కొనసాగింపు

విజయవాడ, మార్చి 17

మద్రాసు రాష్ట్రంలోని ఎన్నూరులోవున్న ఫ్యాక్టికంపెనీ ఎరువులఫ్యాక్టరీలో పనిచేస్తున్న సిబ్బందితో సమానంగా తమకు కూడా వేతనాలు, అదనపు కరువుభత్యం, ప్రమోషన్ అవకాశాలు కల్గగ చెయ్యాలని కోరుతూ యిక్కడకు సమీపంలో వున్న కాడేపల్లి ఫ్యాక్టి కంపెనీ ఎరువుల ఫ్యాక్టరీ ఉద్యోగులు నిన్నటి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

తమ కోర్కెలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని నిన్న సమావేశమైన కార్మికుల సర్వసభ్యసమావేశం, కార్మిక సంఘం తీర్మానించాయి.

ఎన్నూరు ఫ్యాక్టరీలోని కార్మికులతో సమానంగా వేతనాలు యివ్వాలనీ, శాశ్వతికార్మికులు రోజువారీకూలీలు రు. 3 చెయ్యాలనీ, రెగ్యులర్‌గా పనిచేస్తున్న శాశ్వతికార్మికులను పర్మనెంటు చెయ్యాలనీ, పెరుగుతున్న జీవనవ్యయం దృష్టి ప్రాతిపదికగా అధికధరల అలవెన్సు పెంచాలని కార్మికులకు, ఉద్యోగులకు మధ్య అధికధరల అలవెన్సులో వ్యత్యాసాన్ని తొలగించాలనీ యూనియన్ కోరుతూంది.

పని పరిస్థితులను, షిఫ్ట్ డ్యూటీ అలవెన్సు, కరువుభత్యానికి ఉద్యోగుల విద్యార్హత రవాణా సౌకర్యాలు ఏర్పరచవలసిందిగా కోరారు.

వాచ్‌మెన్‌కూడా డ్యూటీకి రాకుండా సమ్మె దాడులు అటకాయించారనీ, అందుచేత ఫ్యాక్టరీలోనిసంస్థాగత రక్షణకు పోలీసు సహాయం యివ్వవలసిందిగా మేనేజ్‌మెంటు అధికారులను కోరిందనీ మేనేజ్‌మెంటు ప్రతినిధి పి. టి. ఐ కి తెలియజేశారు.

శాశ్వతిక సహాయం యివ్వవలసిందిగా వేతన సంఘం నిర్ణయించిన సిఫార్సులను అమలు జరపడానికి మేనేజ్‌మెంటు అంగీకరించిందని ఆ ప్రతినిధి తెలియజేశారు అధిక వేతనం తీసుకునేవారికి రు. 5/- తక్కువ వేతనం తీసుకునేవారికి రు. 12—50 వేతన సంఘం సిఫారసు చేసింది. ప్రస్తుతం వున్న అధికధరల అలవెన్సును తొలగించడానికి మేనేజ్‌మెంటు అంగీకరించిందనీ, దానివల్ల తలసరి రు. 4.50 అదనంగా పెరుగుతుందని చెప్పారు.

లండన్, మార్చి 16

బ్రిటన్‌లో వడ్డీ రేట్లు కీలకమైన బ్యాంకు రేటును నేడు అర శాతం తగించారు. దీనితో బ్యాంకు రేటు 6½ శాతంనుండి 6 శాతానికి తగ్గిపోతుంది.

సేన్ ప్రభుత్వంచే కరువునిధిదుర్వ్యయం

బెంగాల్ రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుని వెల్లడి

కలకత్తా, మార్చి 16

పి. సి సేన్ మంత్రివర్గ హయాంలో జరిగిన కరువుపనుల నిధుల దుర్వినియోగం విశేషాలు ఈరోజు బెంగాల్ శాసనసభలో వెల్లడి అయినాయి.

నక్సలైట్ ఉద్యమం విజృంభించి నేడు జరిగిన వర్షంలో పాల్గొన్న కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మణిసన్యాల్ కరువు నిధుల దుర్వినియోగం గురించి వివరించారు

కరువు నివారణ పనులపేరిట రాష్ట్ర ప్రభుత్వం నిధులు రు. 3.36 కోట్లు ఖర్చు పెట్టిందని. ఇందులో అత్యధికభాగం దుర్వినియోగం అయ్యిందని ఆరోపించారు.

ఈవిషయమై ఆర్థికమంత్రిసమగ్రదర్యాప్తు జరపాలని కోరారు. మిన్నపూర్‌జిల్లాలోని భగవాన్‌పూర్ బ్లాక్‌లో ప్రాంతంలోనే రు. 2.68 లక్షలు ఖర్చుచేయబడిందని, మూడు పునరావాస శాఖ మంత్రి నిజాయితీ వర్గంలో ఈ ప్రాంతం వున్నదని చెప్పారు. ఆ తాలూకాలోనే వున్న మిగతా ప్రాంతాలకు లక్షకు మించి ఖర్చుపెట్టలేదని వివరించారు.

ఈ ఏడాది కరువు నివారణకు, సేన్ ప్రభుత్వం ఖర్చుపెట్టిన మొత్తం రు. 11 కోట్లు సైగా వుందని జ్యోతిబాసు తెలిపారు.

ఆర్థిక పరిస్థితిని మార్చలేకపోతే అధికారంలో కూర్చోం.

కలకత్తా, మార్చి 16

ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాలేకపోయిన తర్వాత వామపక్షప్రభుత్వం అధికారంలో ఒక్క నిముషం కూర్చోదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు శాసన మండలిలో ఈరోజు స్పష్టంచేశారు.

కేవలం పరిపాలనా నిర్వహణ కోసమే తాము పదవులకి రాలేదని అన్నారు. ఆపేదవారి నిర్మూలనకు జరిపే కృషికి అందరూ సహకరించాలని కోరారు.

ఐక్య సంఘటన ప్రభుత్వం నిమ్మొంటు లేకుండా కట్టిన భవనంలాంటిదని ఒక కాంగ్రెస్ సభ్యుడు అన్నమాటలకు జ్యోతిబాసు ప్రస్తావించి, 60 శాతం బెంగాల్ ఓటర్లు నిమ్మొంటు చేశారని చెప్పారని చెప్పారు

రాష్ట్రప్రజలే వామపక్షాల మధ్య ఐక్యత కుదిర్చారని అన్నారు.

విద్యారంగంలో దుర్వినియోగం

కలకత్తా, మార్చి 16

గత 20 సంవత్సరాలలో విద్యాభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లకొలది రూపాయల్ని దుర్వినియోగ పర్చిందని బెంగాల్ నూతన విద్యామంత్రి ప్రొఫెసర్ జ్యోతిభట్టాచార్య ఈ రోజు విద్యార్థులకు చెప్పారు.

ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరపవలసి వున్నదనీ, తనను కలుసుకున్న విద్యార్థులతో మాట్లాడుతూ అన్నారు.

మాజీ మంత్రి వెంకట్రామన్ గెలుపుకై మద్రాసు పెట్టుబడుదారుల తాపత్రయం

మద్రాసు, మార్చి 17

దక్షిణ మద్రాసు పార్లమెంటరీ నియోజక వర్గంనుండి రాష్ట్ర మాజీ పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను గెలిపించాలని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్థులు తాపత్రయపడుతున్నారు. శ్రీ అన్నాదొరై రాజీనామా కారణంగా యీ లోక్‌సభ స్థానానికి ఎన్నిక జరగవలసివుంది.

కాంగ్రెసుకు గూడా తాము ప్రదర్శించిన ఖరీదు అనుసరిస్తే దక్షిణ మద్రాసు పార్లమెంటరీ నియోజక వర్గంలో పోటీ లేకుండా చేసి, వెంకట్రామన్‌కే యివ్వగలమని ముఖ్యమంత్రిఅన్నాదొరై కాంగ్రెస్‌వారికిసూచించారు

ప్రతిపక్ష పార్టీల దయా దాక్షిణ్యాలపైన ఆధారపడియే కాంగ్రెస్ సభ్యుడు, పార్లమెంటుకుగాని, శాసనసభకుగాని, పోటీ చేయగలడని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ గట్టిగా పట్టుబట్టారని గూడా తెలుస్తున్నది.

అయితే వెంకట్రామన్ అభ్యర్థిత్వాన్ని బలపర్చుతూ, వచ్చేవారం మహాసభను యేర్పాటు చేయాలని, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, శ్రీ సి. డి. నాయుడు, రాజా సర్ అన్నామలైచెట్టియార్ ప్రముఖులు చేస్తున్నారు.

వెంకట్రామన్ యిక్కడ ఎన్నికయితే నేమగా, కేంద్ర మంత్రివర్గంలో చేరిపోగల రనిగూడా వీరు తలపోస్తున్నారు.

ఈ ప్రముఖులలో వాణిజ్య సంస్థకు చెందిన కొందరుమంది అయితే చేరారు.

ఉరుగ్వే నాణెం విలువతగ్గింపు

మాంటీవీడియో మార్చి 16

ఉరుగ్వే నాణెం పెసో విలువను ఉరుగ్వే సెంట్రల్ బ్యాంకు నేడు తగ్గించింది. అందువల్ల 70.80 పెసోలు వుంటే డాలరు విలువ 85.00 పెసోలకు పెరుగుతుంది.

మద్రాసులో సోవియట్ కాన్సుల్ జనరల్ కవేరిన్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకు సోవియట్ నుండి సహాయంగా వచ్చిన గోధుమలను బహూకరిస్తున్నారు.

రాగిగనుల అభివృద్ధికి కొత్త కంపెనీ

కేంద్ర మంత్రి డాక్టరు చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 16

గుంటూరు జిల్లాలోని అగ్నిగుండాల, రాజస్థాన్‌లో ఖేత్రి, బీహారులోని పఖా రాగి గనుల త్రవ్వకానికి పబ్లిక్ రంగంలో "హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ కంపెనీ"ని త్వరలో స్థాపించబోతున్నట్టు కేంద్ర ఉక్కు, గనులు, లోహశాఖ మంత్రి డాక్టరు చెన్నారెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

అగ్నిగుండాల రాగిగనులు 14 మైళ్ళ మేరకు విస్తరించివున్నవని, ఈ గనులలో కొంత సీసంకూడా వుందని, బండ్లమొటు, పుల్లూరుకొండ ప్రాంతాలలో 60 లక్షల టన్నుల రాగి, సీసం మరియవార్థాల నిల్వలు వున్నట్లు అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు.

'ఉక్కు ఫ్యాక్టరీ గురించి ప్రస్తుతం మాటాడకండి'

విశాఖపట్నంలో ఐదవ ఉక్కుఫ్యాక్టరీ నిర్మించ బలగలదని హామీ యిస్తారా అని విలేకరులు అడుగగా, "మనం ప్రస్తుతం ఉక్కు ఫ్యాక్టరీపై చర్చింద వద్దు" అని కేంద్ర ఉక్కు, గనుల లోహాల శాఖ మంత్రి డా॥ యం చెన్నారెడ్డి అన్నారు.

త్వరలో, ఆంధ్రరాష్ట్రంలో ఒక భారీపరిశ్రమ నిర్మించబడగలదని మాత్రం అన్నారు. ఆంధ్రలో పారిశ్రామికీకరణకు చాలా మంచి అవకాశం వుందనీ, త్వరలో పరిస్థితిని సరిచేస్తానని అన్నారు.

బొంబాయి, మార్చి 1

మహారాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా శ్రీ టి. యస్. భద్రే (కాంగ్రెస్) నిన్న తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కాకాని నోడించిన కడియాలకు సన్మానం

ప్రతిపక్షాల ఐక్యత ప్రాధాన్యంపై పలువురు ప్రముఖుల ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, మార్చి 16

కృష్ణాజిల్లా, ఉయ్యూరు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాకాని వెంకటరత్నంపై విజయం సాధించి శాసనసభకు ఎన్నికైన శ్రీ కడియాల వెంకటేశ్వరరావుకు నేటిరాత్రి యిక్కడ ఘన సన్మానం జరిగింది.

మిత్ర బృందం యేర్పాటు చేసిన ఈ సభ రైస్‌మిల్లర్ల భవనంలో విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సభలో జిల్లా మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మానికొండ సుబ్బారావు ప్రసంగిస్తూ, 6 రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు యేర్పడిన సందర్భంలో దేశంలో ప్రతి కలవలేకపోయిన ఆంధ్రదేశంలో ఉయ్యూరు నియోజకవర్గంలో శ్రీ కడియాల వెంకటేశ్వరరావు విజయాన్ని సాధించారని అన్నారు.

శ్రీ కడియాల ప్రతిపక్షంలోవుండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు

జిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి ప్రసంగిస్తూ, గత 30 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ప్రజా జీవితం దారుణం యినుసడిచాయని, యిక ముందైనా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా కాంగ్రెసును ఓడించాలని తెలుపుతూ, స్వతంత్ర పార్టీ తరపున శ్రీ కడియాలకు అభినందనలు తెలిపారు.

సభాధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ పలు విశేషాలున్న శ్రీ కాకానిపై విజయాన్ని సాధించడం శ్రీ కడియాల, ఉయ్యూరు నియోజకవర్గ ప్రజల ప్రత్యేకత అన్నారు.

ప్రతిపక్షాల సమైక్య సాధనవల్లనే కాంగ్రెసు అభ్యర్థి ఓటమి సంభవించిందని, కాంగ్రెసు కోరలు తీయాలనే పట్టుదలతో ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పనిచేసిన సంఘటన తమ జిల్లాలో ఇదొక్కటేనని అన్నారు.

ప్రతిపక్షాల అనైక్యత మూలంగానే ఆంధ్రదేశంలో కాంగ్రెసుతిరిగి అధికారంలోకి వచ్చిందనేది సర్వప్రజాసీక అభిప్రాయమని, ప్రతిపక్షాలు చి

EDUCATIONAL

'Account Test (Andhra Pradesh) for: Executive Officers - Subordinate Officers Parts - I, II, P. W. D., Headmasters, Deputy Inspectors'. Test & Zilla Parishad Account Test, Postal Tution offered. Prospectus Free. Apply:

Account Test Institute,
EGMORE, MADRAS—8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ
లోయరు సీలేరు డివిజను.
సీలేరు (వయా) సర్వీసుపట్టణం
విశాఖపట్టణంజిల్లా

కలప వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియ జేయునదేమనగా జిల్లా ఫారెస్టు ఆఫీసు సామిలు డివిజను, సీలేరు కలప వేలము నోటీసు నిబంధనల ననుసరించి, జిల్లా ఫారెస్టు ఆఫీసు బాంబూ డివిజను, సర్వీసుట్టం కాంపౌండులో లాట్లు వారీగా నిల్వయుండునదిగ నుమారు 2500 ఘ॥ అ॥ (70.80 ఘ॥ మీటర్లు) ఏనుగు మద్దె, బండాసు కలప ది 21-3-1967 తేదీ మధ్యాహ్నము 2 గంటలకు సర్వీసుట్టం కలప డిపోయందు జిల్లా ఫారెస్టు ఆఫీసరు లోయరు సీలేరు డివిజను, సీలేరు వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని వేలము వేయబడును. ఇతర వివరములు జిల్లా ఫారెస్టు ఆఫీసరువారి కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.

(సం.) ఎ హెచ్. మూస్వీ
జిల్లా ఫారెస్టు ఆఫీసరు
లోయరు సీలేరు డివిజను, సీలేరు.
సీలేరు. 2-3-1967

విశాఖపట్నంజిల్లా అటవీశాఖ
1967-68

జనరల్ సేల్ నోటీసు

విశాఖపట్నం జిల్లా అటవీశాఖలో చేరిన అన్ని రేంజిల యొక్క ఈ దిగువ నుదహరించిన కూపులు 1967-68 సంవత్సరమునకు 6-4-67 తేదీ మధ్యాహ్నం 1 గంటకు విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసువారిచే గాని, వారి అనుమతి పొందినవారిచే గాని, విశాఖపట్నంజిల్లా ఫారెస్టుఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. పాటదారులందరు పాటలో పాల్గొనుటకు ముందుగా వారు పాట దలచుకొన్న కూపులను స్వయముగా తనిఖీ చేసికొనవచ్చును. కంట్రాక్టుకు సంబంధించిన ఇతర వివరములు విశాఖపట్నంజిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని, దానికి అనుబంధమైన రేంజి ఆఫీసులోగాని, ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును. లేదా పోస్టు ద్వారా కోరినవారికి అట్టి వివరములు తెల్పి పత్రము పంపింపబడును.

అమ్మబడు కూపులు

విశాఖజిల్లా అటవీశాఖలో, అన్ని రేంజిలలోని

1. వంటచెరకు కూపులు
2. పోల్ & స్పార్ టింబరు కూపులు
3. ఫేగేట్ వుడ్ కూపులు
4. చిల్లర ఫలసాయము (M. F. P.) (A. P. S. T. C. D. & Development Corporation వారికి గుత్తకు ఇవ్వనిచో అమ్మబడును)
5. బండి చింతుగెడ్డె చింతపల్లి రేంజిలోనివి.

(Sd) ఆర్. అప్పారావు.
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు.
విశాఖపట్నం-2

వి.ఐ. లెనిన్
సంక్షిప్త జీవితచరిత్ర

ప్రపంచం లెనిన్ మహాశయుణ్ణి శ్రామిక ప్రజల గురువుగా, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నిర్మాతగా, సోషలిస్టు విప్లవ పితామహుడిగా, సోవియట్ రాజ్య స్థాపకుడుగా, మానవ కాంక్షయం కొత్తకిరణాలే నిరాడంబర జీవితా గుర్తించింది ఈ సంగ్రహజీవితంలో ఆయన జీవిత చరిత్ర, పోరాటపథ ఉపదేశాలూ క్లుప్తంగా వివరింపబడ్డాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి చెందిన మార్క్సిజం - లెనినిజం ఇన్‌స్టిట్యూట్ దీనిని తయారు చేసింది.

140 పేజీలు రెండు రు. 0-80

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్

ADMARK

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, మార్చి 17

విజయవాడ రీజినల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన ఉత్పత్తి దారులనుండి కొనుగోలుచేసిన 16-3-67నాటి బోతుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.)

ధాన్యం	75 కి.	100 కి
నందిగ్లు : విజయవాడ	రు. 37-13	49-50
" కాకినాడ	37-13	49-50
" చిత్తూరు	—	—
అక్కుమ్మ : విజయవాడ	31-13	41-50
" తాడేపల్లిగూడెం	31-13	41-50
" కాకినాడ	31-13	41-50
" అమలాపురం	—	—
నన్నుకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	34-13	45-50
నన్నులు : అమలాపురం	—	—
మొలకొలుకులు నెల్లూరు	37-13	47-50
మిల్లు బియ్యం		100 కి
నెలుగ్లు : విజయవాడ		78-02
" కాకినాడ	"	78-02
అక్కుమ్మ : విజయవాడ కొత్తవి		65-82
" తాడేపల్లిగూడెం	"	65-82
" కాకినాడ	"	65-82
" అమలాపురం		—
నన్నుకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం		71-93
నందిగ్లు : చిత్తూరు		—
నన్నులు : అమలాపురం		—
మొలకొలుకులు నెల్లూరు		78-02
పప్పుశనగ		
కాయలు విజయవాడ		147-92
" నంద్యాల		165-00
" ఆదోని		175-00
" విజయనగరం		150-00
పప్పు విజయవాడ		212-50
" నంద్యాల		212-00
" ఆదోని		215-00
" విజయనగరం		220-00
నూనె విజయవాడ		444-60
" నంద్యాల		442-50
" ఆదోని		440-00
" విజయనగరం		441-33
ఆవరాలు		
కందులు : విజయవాడ		94-00
" గుంటూరు		95-00
" అమలాపురం		—
మినుములు : విజయవాడ		133-00
" గుంటూరు		142-00
" అమలాపురం		108-00
పెసలు విజయవాడ		123-00
" గుంటూరు		120-00
" అమలాపురం		108-00
" విశాఖపట్నం		118-00
శనగలు : విజయవాడ		145-00
జొన్నలు		
అనంతపురం	తెల్లవి	81-21
నంద్యాల	నవ్వవి	51-50
బెల్లం		
తునిలో	1 వ రకం	110-00
"	3 వ రకం	90-00
హిందూపురంలో	1 వ రకం	127-00
"	3 వ రకం	105-00
చిత్తూరులో	1 వ రకం	100-00
"	3 వ రకం	85-70
అనకాపల్లిలో	1 వ రకం	99-00
"	3 వ రకం	84-00
తాడేపల్లిగూడెం	1 వ రకం	114-00
	3 వ రకం	93-00
జీడిపప్పు		
మోరి అమెరికన్ రకం		1063-63
" ఇండియన్		990-90
" బర్మలు		954-54
" ముక్కలు		813-18
మిర్చి		
జి. 2. ఒకటవ రకం గుంటూరు		930-00
జి. రెండు రకం "		870-00
జి. వ2 రకం 2. వర్క		—
చింతపండు		
చిత్తూరులో		133-00
హిందూపురంలో	1 వ రకం	300-00
	2 వ రకం	230-00
బంగారెడ్డిపాలెంలో		150-00
పమనపల్లి		260-00
నెయ్యి		
వల్సాడు		దేశవాళి
బంగోలులో		830-00
గుంటూరు	840-00	850-00
కొబ్బరికాయలు		
(వెయ్యింటికి ధరలు)		కొత్తవి : పాతవి

రాజస్థాన్ సంయుక్తదళ్ ఢిల్లీ యాత్ర

విచ్ఛిన్నంచేయడానికి కాంగ్రెస్ కుతంత్రం

ప్రతిపక్షాల మెలకువ కారణంగా విఫలం

న్యూఢిల్లీ, మార్చి 16

రాజస్థాన్ సంయుక్త దళ్ శాసన సభ్యులు 93 మంది మొన్న ఢిల్లీ వెళ్ళి రాష్ట్రపతిని కలుసుకోవటానికి వీలులేకుండా చేయటానికి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చేయగల ప్రయత్నాలన్నీచేసి విఫలులయినారు

రాష్ట్రపతిని అనుకోన్న ప్రకారం కలుసుకొని మెమోరాండం అందచేయటానికి సంయుక్తదళ్ సభ్యులు సమర్థులే అయిన ఏర్పాట్లు చేయుచున్నారు అయితే వారియత్నాలను భగ్నంచేయటానికి కాంగ్రెస్‌వారులు అంతకంటే గట్టి ఏర్పాట్లే చేశారు. కాని ప్రతి జిల్లా ప్రముఖులను మెలకువ వల్ల కాంగ్రెసువారి యత్నాలు ఫలించలేదు.

ఆల్. టి. సి. బస్‌లలో 90శాతం సభ్యులు ఒకేపూట వెళ్ళటానికి ముందు ఏర్పాట్లు చేసుకున్నారు. తీరా ఈ సమస్యలంతా బస్ స్టాండ్‌కి చేరుకున్న తర్వాత ఆల్. టి. సి. అధికారులు వచ్చి బస్‌లు లేవన్నారు.

పలితంగా వేరే ఏర్పాట్లు చేసుకొని సకాలంలో ఈ సభ్యులు ఢిల్లీ చేరటం చెప్పదగినదయ్యింది.

భరత్‌పూర్ రాజా బెదరింపు

ఇంతటితో ఆయుధాలేవీ లేకుండా నూటికి నమ్మినబంటు అయిన భరత్‌పూర్ రాజా రంగంలోకిదిగి ఇద్దరు యస్. యస్. పి. సభ్యుల్ని ఢిల్లీ వెళ్లనీయకుండా చేయటానికి యత్నించారు.

యస్. యస్. పి. సభ్యులయిన శ్రీ నర్ సింగ్, శ్రీ ముకుట్‌లు తమ ప్రాంతం వాస్తవ్యులనుక వారిద్దరినీ తనకి అప్పగించమని భరత్‌పూర్‌రాజా నాయత్రచేసినా దిసమొలతో చేశారు. వారిద్దరూ జీరత్‌పూర్‌లో వున్నారని ఆయనకు గాయత్రచేసి చెప్పారు.

తుపాకీ చేబూని, భరత్‌పూర్ రాజా అయిద్దరికోసం వెళ్ళారు. కాని వారి సంగతి తెలిసి ముందే తప్పించుకున్నారు. ఏలాగ యితేనేం వారిద్దరు కూడా సకాలంలో ఢిల్లీ చేరుకున్నారు.

రాజస్థాన్ గవర్నర్‌తో చావన్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 16

జైపూర్‌నుండి నిన్న ఢిల్లీ వచ్చిన రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానందతో కేంద్ర హోంమంత్రి చావన్ ఈరోజు చర్చలు జరిపారు

రాష్ట్రపతి పాలనను నెలకొల్పిన తర్వాత రాష్ట్రంలో వచ్చిన పరిణామాల గురించి ఉభయుల మధ్య చర్చలు జరిగాయి.

రేపు (17 వ తేదీ) రాజస్థాన్ గవర్నర్ రాష్ట్రపతిని కలుసుకుంటారని తెలుస్తున్నది.

తంజావూరు జిల్లాలో 1.65 లక్షల టన్నుల ధాన్య సేకరణ

తంజావూరు, మార్చి 16

తంజావూరు జిల్లాలో సివిల్ సప్లయి అధికారులు దొంగనిల్వలను బయటికిలాగే కృషి సమర్థవంతగా ఎల్లారోజుల్లో సుమారు 1,700 బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మద్రాసు రాష్ట్రంలో ఆహారధాన్యాల దొంగ వర్తకం జరగకుండాను, దొంగ నిల్వలను బయటికి లాగడానికి తీవ్ర చర్యలు తీసుకోవడానికి యిటీవల జరిగిన కలెక్టర్లసమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ అన్నాదొరై చెప్పిన విషయాలకు విపరీతమే

ప్రభుత్వం ధాన్యసేకరణను తీవ్రతరం చేసిన పలితంగా యింతవరకు తంజావూరు జిల్లాలో 1.65 లక్షల టన్నుల సాంబా ధాన్యం సేకరించబడ్డాయి. వాటిలో 65,000 టన్నులు అప్పుడే తమిళ ప్రాంతాలకు తరలించబడ్డాయి.

విద్యుత్ పరిశ్రమ ఉద్యోగుల తాత్కాలిక కరువుభత్యం సమస్య

కేంద్ర వేతనాల సంఘ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 16

విద్యుత్ పరిశ్రమలలో నియోగింపబడిన ఉద్యోగులకు, తాత్కాలిక కరువుభత్యం మంజూరు చేసే సమస్య, విద్యుత్ పరిశ్రమల కేంద్ర వేతనాలబోర్డు పరిశీలిస్తున్నది.

దేశంలోని కొన్ని నిర్దిష్ట కేంద్రాలలో వ్యక్తిగత అభిప్రాయాలను తీసుకోవానికి యీ బోర్డు నిశ్చయించింది.

ఎక్కువగా న్యూఢిల్లీలోని వేతనాలబోర్డు కార్యాలయంలో అభిప్రాయాలను తీసుకొంటారు.

దేశ విధానాలపై అభిప్రాయ ప్రకటన

రాష్ట్రపతి స్థానానికి పోటీచేసేవ్యక్తి చెయ్యాలని శ్రీ గోరే విజ్ఞప్తి

పూనా, మార్చి 16

భారతదేశంలో వచ్చే ఐదుసంవత్సరాల్లోను జరగవలసిన అభివృద్ధి కృషిపైన, దేశం అనుసరించవలసిన విధానాలపైన రాష్ట్రపతి పదవికి పోటీచేసే అభ్యర్థి ఒక స్పష్టమైన ప్రణాళికను ప్రకటించాలనీ, ఆ విధంగా వివిధ సమస్యాభారం దేశం ఎదుర్కొనే సమస్యలపైన ఆ అభ్యర్థి దృక్పథం ఏమిటో ప్రజలు తెలుసుకోడానికి వీలవుతుందనీ సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. జి. గోరే ఒక సూచన చేశారు

ఆయన నేడు విలుకరులకిచ్చిన పత్రికా ప్రకటనలో యిలా తెలియజేశారు :

రాష్ట్రపతిగా వుండే వ్యక్తి ప్రతిష్ఠకలవాడుగా మాత్రమేకాక, ఆ పదవిని తనకు కాంగ్రెసు ఒకరాయబారిగా యివ్వినట్లు ఆ వ్యక్తి భావించేవాడుగా వుండరాదని అన్నారు.

గత మూడు ఎన్నికలలోను పార్లమెంటులోను, వివిధ రాష్ట్ర శాసన సభల్లోను కాంగ్రెసుకి అత్యధిక మెజారిటీ కలదనీ, ప్రస్తుతం అట్టి మెజారిటీ లేనందువల్ల భవిష్యత్తులో రాష్ట్రపతి నిర్వహించే పాత్ర ఎంతో వుండదని సంతృప్తిపడ రాదనీ ఈ పరిస్థితుల్లో అవసరమని కూడా ఆయన తెలియజేశారు.

రాజ్యాంగ పద్ధతి ప్రకారం రాష్ట్రపతికి గల అసాధారణ అధికారాలను అమలు పరచ వలసినదిగా రాబోయే సంవత్సరాల్లో ఆయనకోరవచ్చునని కూడా శ్రీ గోరే తెలియజేశారు.

రాజస్థాన్ విషయంలో రాష్ట్రపతి స్వయంగా జైపూర్ వెళ్ళి పరిస్థితులను అవగాహన చేసుకొని, ప్రతిపక్షాల ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నరుకు ఉత్తరువు చేసి వుండవలసిందని గోరే అన్నారు

రాజస్థాన్ శాసనసభకు సస్పెండు చేస్తూ కేంద్ర హోంమంత్రి చావన్ తీసుకున్న చర్య రాజ్యాంగ పరిధిలోనిదైన చర్య అని తూర్పారబట్టారు. ఆ చర్య వోటర్లని మోసగించడమేనని కూడా విమర్శించారు.

'ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెసు తప్పుడు విధానాలే కారణం'

రాజాజీ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 16

'ఇంతకాలంగా కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన తప్పుడు విధానాలే దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడడానికి ప్రధాన కారణమని పార్లమెంటుకు ఎన్నుకోబడిన స్వతంత్రపార్టీ అభ్యర్థులకు అభినందనలు తెలపడానికి నేడిక్కడ ఏర్పాటు చేయబడ్డ సభలో ప్రసంగిస్తూ శ్రీ సి రాజగోపాలాచారి విమర్శించారు.

స్వతంత్రపార్టీ దేశం నేడెదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై కేంద్రీకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

నాకసం అయిపోయిన దాన్ని బాగు చెయ్యడం చాలా కష్టంతో కూడుకున్నదని అనీ, తాను చేసిన తప్పులనుండి కాంగ్రెసు ఏమీ నేర్చుకోలేదనీ, అసమర్థత అనుభవం నుండి మనం నేర్చుకోవాలనీ స్వతంత్రపార్టీ సభ్యులకు గుర్తుచేశారు.

దేశ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీచెయ్యలేవనీ, అందుకు కారణం కేంద్ర ప్రభుత్వం అన్ని అధికారాలను చేతిలో పెట్టుకోవడమేననీ, భారతదేశాన్ని కేంద్రం హిమాలయాలంత పెద్ద దుణగ్రస్త దేశంగా తయారు చేసిందనీ చెప్పారు.

స్వతంత్రపార్టీ సభ్యులు తమ లక్ష్యానికి సన్నిహితమయ్యేంతవరకు గుర్రపు రౌతువలె తాను కొరడా ఝుళిపిస్తుంటాననీ, పార్టీలో స్థానాలకోసం సభ్యులు పోటీ పడరాదనీ, అట్టి స్థితిలో కాంగ్రెసుతో తాము పోటీపడలేమనీ స్వతంత్రపార్టీ నాయకుడు రాజగోపాలాచారి చెప్పారు.

పార్లమెంటులోని తమ పార్టీ సభ్యులు రాజ్యాంగానికి కట్టుబడి వుండాలనీ సహాయనిరాకరణగాను, పట్టు ఉలంపనగాను, అందోళనగాను తమ కర్తవ్యంగా భావించరాదనీ, తమ పార్టీ రాజ్యాంగబద్ధమైన పార్టీగా వుండాలనీ ఆయన హితబోధ చేశారు.

కాంగ్రెసుపై ప్రజలు చాలా తీవ్రంగా పగ తీర్చుకున్నారని సాసుమూతి ప్రకటించారు.

తర్వాత ఒరిస్సాముఖ్యమంత్రి సింగ్‌దేవ్, లోక్‌సభలో స్వతంత్ర పార్టీ నాయకుడు మసానీ ప్రసంగించారు.

ఫిల్ముల మార్పిడికి యుగోస్లావియా ప్రతినిధి సూచన

న్యూఢిల్లీ, మార్చి 16

భారత-యుగోస్లావియా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంక్రింద యుగోస్లావియా ఫీలిం డైరెక్టరు, ప్రొఫెసరు ఫెరోవాంక కోవిక్ భారతదేశంలో పర్యటిస్తున్న సందర్భంగా, భారత-యుగోస్లావియా ప్రభుత్వ స్థాయిలో పరస్పరం ఫిలిములను మార్పిడి చేసుకోవాలని నేడిక్కడ ఒక సూచన చేయబడింది.

భారత - యుగోస్లావియాల మధ్య ఎన్నో సంబంధాలు వున్నప్పటికీ, ఫిలిం రంగం వాస్తవానికి విడిచిపెట్టబడిందని ఆయన పత్రికా గోష్ఠిలో చెప్పారు. ఫిలిం ఎగుమతి దిగుమతిదార్లు ఏ విధమైన వాణిజ్యాన్ని జరపడానికి సిద్ధంగాలేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు.

యుగోస్లావియా ప్రతి సంవత్సరం 200 నుండి 220 వరకే ఫిలిములను యుగోస్లావియాలో ప్రదర్శించడానికి దిగుమతి చేసుకుంటున్నదనీ, వాటిలో భారతదేశ ఫిలిములు వుండడంలేదనీ అన్నారు.

ఉభయ దేశాలు ఫిలింలను పరస్పరం మార్పిడిచేసుకుంటూ క్రమేణా ఉభయ దేశాలుకలిసి ఫిలిములు ఉత్పత్తి చెయ్యడానికి కృషి చెయ్యాలనీ అన్నారు.

ఆయన తన యీ పర్యటనలో ఫిలిం ప్రొడ్యూసర్లతోను, డైరెక్టర్లతోను, డిస్ట్రిబ్యూటర్లతోను, ప్రభుత్వాధికారులతోను చర్చలు జరిపారు.

పూనాలోని భారత ఫిలింసంస్థ, ప్రసారం లోని ఉత్తమ ఫిలిం సంస్థలతో పోల్చదగినదిగావున్నట్లు చెప్పారు.

హిందీ వ్యతిరేక ఆందోళనలో అరెస్టు అయినవారి విడుదల

మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, మార్చి 16

మద్రాసు రాష్ట్రంలో, జరిగిన హిందీ వ్యతిరేక ఆందోళనోద్యమంలో జైలుకెక్కడి ప్రస్తుతం జైళ్ళలో వుంటున్న అందరినీ విడుదల చేయడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. ఇంతవరకు ఎటూతేలకుండా వున్న కేసులనుగూడా ఉపసంహరించుకోవడానికి నిశ్చయించింది.

ఈసందర్భంగా, మొత్తం 1027 మందికి జైలు శిక్ష విధించబడినా, కేసులు పెట్టబడగానే జరిగింది.

ఈ రోజు రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ముఖ్యమంత్రి ప్రకటనచేస్తూ యీ విషయం తెలిపారు.

వేసవిలో రాజకీయ పాఠశాలలు

జిల్లా స్థాయిలో నిర్వహించాలని రాష్ట్ర యువజన సమాఖ్య కార్యవర్గ నిర్ణయం

గుంటూరు, మార్చి 17

వేసవిలో జిల్లా స్థాయిలో రాజకీయ పాఠశాలలు నిర్వహించి, యువజనుల రాజకీయ శైక్షణ్యానికి దోహదంచేయాలని ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గం మార్చి 12 వ తేదీన గుంటూరులో సమావేశమై తీర్మానించింది.

రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ బి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

75 వేల సభ్యత్వాన్నికి పిలుపు

రాష్ట్రవ్యాపితంగా, యువజన సంఘాలన్నీ కనీసం సభ్యత్వాన్ని చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలని 75 వేలమంది యువజనులను సభ్యులుగా చేర్చాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది

విమలాదేవి మృతికి సంతాపం

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘ నాయకురాలు మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వీరమాచనేని విమలాదేవి ఆకస్మిక మరణానికి రాష్ట్ర యువజన సమాఖ్య కార్యవర్గం గాఢ సంతాపాన్ని ప్రకటించింది.

ఎన్నికలపై సమీక్ష

వచ్చే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్‌లో పెక్కు రాజకీయ పార్టీలు నీచమైన అవినీతి చర్యలకు దిగటాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది. ముఖ్యంగా ఇలాంటి అవినీతి చర్యలను యువజన సంఘాలు తీవ్రంగా ప్రతిఘటించాలని సమావేశం పిలుపునిచ్చింది.

కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటుపట్ల హర్షం

పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడటంవల్ల రాష్ట్ర యువజన సమాఖ్య హర్షాన్ని ప్రకటించింది.

రాజస్థాన్‌లో మైనారిటీగావున్న కాంగ్రెస్ చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించేందుకు జరుగుతున్న అక్రమ చర్యలను సమావేశం తీవ్రంగా గర్హించింది.

కేసుల ఉపసంహరణకు డిమాండ్

తుమ్కూరు ఫ్యాక్టరీ ఆందోళనోద్యమ సందర్భంగా ప్రభుత్వం బనాయించిన కేసులన్నింటినీ వుపసంహరించుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది

ఈ సమస్యపై ఆంధ్ర ముఖ్యమంత్రి పత్రికా రాయబారం నడపాలని కూడా సమావేశం తీర్మానించింది.

రాష్ట్ర యువజన నాయకులైన శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ ఎం. జె. మోహనరావులపై రాష్ట్ర ప్రభుత్వం క్రూరమైన కేసులు బనాయించి నడుపుతూండటం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

మధ్య ప్రదేశ్‌లో గోధుమ రేషన్ కోత

భోపాల్, మార్చి 16

చౌక దుకాణాల ద్వారా యిచ్చే గోధుమ రేషన్‌లో ఈ రోజు నుంచి 33 శాతం కోత పెడుతూ మధ్య ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఇంతవరకు అమలుజరుగుతున్న పద్ధతి ప్రకారం నెలకు తల 1 కి 6 కిలోల గోధుమ లభిస్తున్నది గరీబుకష్టంచేసే కార్మికులకు అదనంగా రెండు కిలోల జొన్నలు దొరకుతున్నాయి.

ఇక నుండి గోధుమలు తల 1 కి నెలకి 4 కిలోల మాత్రమే యిస్తారు. మిగిలిన రెండు కిలోల గోధుమ బదులు జొన్నలుగాని, మొక్కజొన్నపిండిగాని యిస్తారు.

స్వదేశీ, విదేశీ గోధుమ నిల్వలు తరిగిపోయినందున ఈ నిర్ణయం చేయవలసి వచ్చిందని, ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. ఈ నెలకు కేంద్రం 13 వేల టన్నుల గోధుమ మాత్రమే కేటాయించిందని అన్నారు. తరిగి తగినన్ని నిల్వలు లభ్యమయ్యే వరకు ఈ కోత కొనసాగుతుందని చెప్పారు.

జబల్‌పూర్‌వద్ద కారు ప్రమాదం : 4 గురి మరణం

బారాబంకీ, మార్చి 16

వ్యాపార కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు వివాహ వసువులుకొని వెనుతిరుగగా జబల్‌పూర్‌కు దగ్గరలోని గ్రామం వద్ద కారు చెట్టుకు గుద్దుకొంది, ఈ ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారు.

చనిపోయినవారిలో ఇద్దరు పురుషులు ఒక స్త్రీ, ఒక పసిపాప వున్నారు. తీవ్రంగా గాయపడిన మరో పాపను ఆస్పత్రిలో చేర్చారు.

కారు పూర్తిగా ధ్వంసమయింది.

Roc. No. 180/66 Date 15-3-67

రీ టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా కైకలూరుతాలూకా కోడుకొల్లు గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణము R S. No. 166 లో చేయుటకు సీలు టెండర్లు ది. 23—3—67 న సాయంత్రం 3 గంటలలోగా ఈ పంచాయతీ కార్యనిర్వహణాధికారిద్వారా తీసుకోబడును. అదే రోజు 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

పని పేరు : R S. No. 166 లో ఆఫీసు భవన నిర్మాణము.

ఎస్టిమేటు : రూ. 8,900/- లు

దరావతు . రూ. 445/- లు

(సం) పి వెంకటేశ్వరరావు.
కార్యనిర్వహణాధికారి.
గ్రామ పంచాయతీ కార్యాలయము.
కోడుకొల్లు—15-3-67

వేలం నోటీసు

నెల్లూరు జిల్లా, చింతలదేవిలో నున్న ప్రభుత్వ పశువుల ఫారమునకు సంబంధించిన దాదాపు 23 పశువులు (ఒకోటు జాతి ఆవులు, కోడెలు, తమువులు, ఎడ్లుమరగైనవి) 23-3-1967 వ తేదీ ఉదయం 10 గంటల నుండి కావలి పశువుల ఆసుపత్రి ఆవరణము నందు నడపు ఫారం సూపరింటెండెంటు గారిచే బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు రు. 100/- లు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. వేలంలో గెలుపొందిన వారికి ఈ పశువు వేలం ముగిసిన వెంటనే వాపసుచేయబడును, వేలంలో గెలుపొందిన వారు వేల్పుటాక్సుతో సహా పూర్తి మొత్తము వెంటనే చెల్లించి పశువులను స్వాధీనపరచు కొనవలయును. కారణము తెలుపకయే వేలము రద్దు చేయుటకుగాని, నిలుపుదల చేయుటకుగాని, సూపరింటెండెంటు గారికి సర్వహక్కులు గలవు.

ఇట్లు,
సూపరింటెండెంటు
ప్రభుత్వ పశువుల ఫారం, చింతలదేవి

శ్రేష్ఠమైన పొగాకు,

శ్రేష్ఠమైన రుచి

చార్మినార్ యొక్క విలువైన,

ముదురు గోధుమ రంగు పొగాకు
కోసం చూడండి

చక్కనినవొనాన .... అద్వితీయమైనరుచి. ప్రత్యేకమైనది. మూడుసార్లు పక్వముచేయ బడినది అయిన పొగాకు వాటిని చార్మినార్ కుయిస్తున్నాయి. అవి దానిని భారతదేశములో నూరు కోట్లు అమ్మకమయ్యే మొట్టమొదటి సిగరెట్లుగాను... మరియు ప్రపంచమంతటా అత్యధికముగా అమ్మకమయ్యే సిగరెట్లలో ఒకటిగా చేశాయి!

అద్వితీయమైనది చార్మినార్
ఇండియాలో తయారవుతున్న సిగరెట్

వజీర్ సుల్తాన్ తయారీ

విశాలాంధ్ర విశాల సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు, ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.